# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
27-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 176
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, గురువారం, తిథి : నవమి మ.03.48 వరకు, నక్షత్రం: విశాఖ, తె :01.10 వరకు, వర్జ్యం: ఉ.05.22-06.56 వరకు, దుర్ముహూర్తం: మ.03.22-04.13 వరకు, రాహుకాలం: మ.01.58-03.35 వరకు





## తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేల సంఖ్యలో మిస్సింగ్ కేసులు

72,767 మంది బాలికలు, మహిళలు అదృశ్యం

అదృశ్యంపై కేంద్ర ప్రభుత్వం కీలక విషయాలు వెల్లడి

2




## దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా..

ప్రపంచ మూడో ఆర్థికశక్తిగా భారత్!

సమావేశాల టూరిజానికి 'భారత్ మండపం' ఊతమిస్తుంది

భారత్ అభివృద్ధి ప్రయాణం ఆగదు

బీజేపీ మూడోసారి అధికారంలోకి..

ప్రధాని నరేంద్ర మోదీ

వివరాలు.. 2లో

# వరుణుడి ఉగ్రరూపం



## దేశ వ్యాప్తంగా వర్ష బీభత్సం

లోతట్టు ప్రాంతాలకు హెచ్చరికలు

పొంగిపొర్లుతున్న వాగులు, నదులు

వర్షాలతో నగరాలు అతలాకుతలం

గోదావరికి పోటెత్తిన వరద..

తుంగభద్ర డ్యామ్‌కు లక్ష క్యూసెక్కుల వరద

కృష్ణమ్మకు జలకళ..

రానున్న రెండ్రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం

కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ

మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..

వాతావరణ శాఖ హెచ్చరిక

**రెండు రోజుల పాటు ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వచ్చి చేరుతున్న వరద ప్రవాహంతో సాగునీటి ప్రాజెక్టులు, ప్రధాన జలాశయాలకు వరద పోటెత్తుతోంది. జనజీవనం స్తంభించింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రధాన జలాశయాలు, సాగునీటి ప్రాజెక్టులకు వరద క్రమంగా పెరుగుతుండటంతో పరవళ్లు తొక్కుతున్నాయి. వారం రోజుల క్రితం వెలవెలబోయిన జలాశయం.. ప్రస్తుతం పరవళ్లు తొక్కుతున్నా. లోతట్టుప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. ముంపుప్రాంత గ్రామాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు.**

న్యూఢిల్లీ, జూలై 26 : దేశ వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా వర్షాలు బీభత్సంగా కురుస్తున్నాయి. దీంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేసింది. మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజుల్లో గోవా, మహారాష్ట్ర కొంకణ్ ప్రాంతం, కోస్తా కర్ణాటక, కోస్తాంధ్ర, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ బుధవారం తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్లోని కొన్ని ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాయ్ గఢ్ జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు అధికారులు గురువారం వరకు సెలవు ప్రకటించారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో ఆకస్మిక వరదలు, ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మరోవైపు బియాస్ నది కారణంగా వాయువ్య భారత దేశంలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. జూన్ 24న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్ లో 652 ఇళ్లు పూర్తిగా దెబ్బ తినగా.. 6,686 ఇళ్లు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. 236 దుకాణాలు, 2,037 గోశాలలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ డేటాను ఉటంకిస్తూ పీటీఐ తెలిపింది. జులై 26-27 తేదీలలో హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కార్యాలయం 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, బురదజల్లులు, నదులలో ప్రవాహాలు పెరగడం వంటి హెచ్చరికలు చేసింది. మరోవైపు ముంబయి మెట్రోపాలిటన్ ప్రాంతానికి 'ఆరెంజ్'

..మిగతా 2లో

## దంచికొట్టిన భారీ వర్షం..

ఏపీలో 6 జిల్లాలకు రెడ్ అలర్ట్

13 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..

2



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల దృష్ట్యా సీఎస్, డీజీపీ సమీక్ష

హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించిన జీహెచ్ఎంసీ



**హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్):** రానున్న రెండు రోజులు.. తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో తెలంగాణలో రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపిన వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. బుధవారం, గురువారం అతి నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు రెడ్ వార్నింగ్ జారీ చేసింది. దక్షిణ తెలంగాణ పూర్తిగా ఆరెంజ్

..మిగతా 2లో



## మోదీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానం..

నోటీసులు అందించిన కాంగ్రెస్, బీఆర్ఎస్

తీర్మానాన్ని ఆమోదించిన లోక్‌సభ స్పీకర్

విపక్షాలు ఆందోళనలతో దద్దరిల్లిన పార్లమెంట్..

వివరాలు.. 2లో



## ఇది నా హక్కులకు భంగం

మైక్ కట్ చేయడం.. నాకు 'అవమానమే'

కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం

మీ మాటలకు చేతలకూ పొంతన లేదు

మీ లేఖ వాస్తవరూపంలో ఉన్నది కాదు

పదాలకు, మీ చేతలకు ఎంతో తేడా ఉంది

అమిత్ షాపై మల్లికార్జున ఖర్గే విమర్శలు

వివరాలు.. 2లో

## 30న పాలమూరు ప్రజాభేరి

పాలమూరు ప్రజాభేరి విజయవంతానికి హస్తం సన్నాహాలు

హాజరుకానున్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ



**హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ హాజరయ్యే పాలమూరు ప్రజాభేరీ బహిరంగ సభను.. హస్తం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ సహా ఇప్పటికే పలు ప్రజాకర్షక ఎన్నికల హామీలను ప్రకటించిన కాంగ్రెస్.. కొల్లాపూర్‌లో జరిగే సభ ద్వారా మహిళా డిక్లరేషన్‌కు సిద్ధమవుతోంది. మహిళలకు ఏ పార్టీ ఇవ్వని విధంగా, గతంలో ఎప్పుడూ లేని హామీలను ప్రియాంక.. ప్రకటించనున్నారని నేతలు చెబుతున్నారు. ఇదే సభలో మాజీ మంత్రి జూపల్లి కష్ణారావు, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి సహా.. కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఖమ్మంలో జరిగిన రాహుల్‌గాంధీ సభ తర్వాత.. ఈనెల 30న నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ వేదికగా కాంగ్రెస్ తలపెట్టిన పాలమూరు ప్రజాభేరి విజయవంతానికి హస్తం పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ.. ఆ సభకు హాజరుకానుడటంతో విస్తత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీలు, సీనియర్ నేతలతో సన్నాహక సమావేశాన్ని మహబూబ్‌నగర్‌లో నిర్వహించారు. కేసీఆర్ పాలన వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు.. కాంగ్రెస్ గెలిస్తే ఏం చేయబోతోందో ఆ సభ ద్వారా ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇప్పటికే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఆసరా పింఛన్ల పెంపు సహా ప్రజాకర్షక వాగ్దానాలను

..మిగతా 2లో

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి

అభివృద్ధి, సంక్షేమానికి సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యం

మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు




**హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, దేశానికే అదర్శంగా నిలిచిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఆరెకటిక సమాజం ప్రతినిధులు, కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నాయకులు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వం, బీఆర్ఎస్ పార్టీ ఆవశ్యకతను గుర్తించే వివిధ పార్టీల నుంచి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టే బీఆర్ఎస్ వైపు నిలబడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీలోనే ప్రతి కార్యకర్తకు సముచి గౌరవం దక్కుతుందన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పార్టీ పటిష్టతకు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో

..మిగతా 2లో

## బీసీ పోస్టుమెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వసతులు



ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా వసతులు

28న బిసి మంత్రులు, బిసి సంఘాల నేతల సమక్షంలో జీవో విడుదల, లోగో ఆవిష్కరణ

బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

7



## తెలంగాణకు వస్తా.. వ్యవసాయ ప్రగతి చూస్తా

అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూడాలని ఉంది

హరిత విప్లవ పితామహుడు ప్రొఫెసర్ స్వామినాథన్

ఆయనను చెన్నైలో కలిసిన రాష్ట్ర వ్యవసాయశాఖ బృందం

నా జన్మకు లభించిన సార్థకత: మంత్రి నిరంజన్‌రెడ్డి

3



## కోర్టు నన్ను ఎమ్మెల్యేగా గుర్తించింది

నా నియోజకవర్గంలో ఏం జరుగుతుందో అందరికీ తెలుసు

నేను బీఆర్ఎస్ బీ ఫామ్ మీదనే గెలిచాను

మీడియా సమావేశంలో జలగం వెంకట్రావ్

వివరాలు.. 2లో

### మంచిమాట

ఏమీ లేనట్టు..
అన్నీ పోయినట్టు
ఎప్పుడూ ఉండకు..!
ఏమీ లేకున్నా.. అన్నీ ఉన్నట్టే
ఉండటం మొదలెట్టు..!
అప్పుడే అన్నీ రావడం
మొదలెడతాయి..!

శుభోదయం

# వరుణుడి ఉగ్రరూపం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

వార్నింగ్‌లో ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. గురువారం) దాదాపుగా 8 జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. అందుకోసమని రెడ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే రేపు కొన్ని ఈశాన్య, తూర్పు తెలంగాణతో పాటు పశ్చిమ తెలంగాణలోని జిల్లాలకు కూడా రెడ్ అలర్ట్ ఉంది. మిగితా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనివాతావరణశాఖ తెలిపింది. అంతేకాకుండా హైదరాబాద్‌లో ఈ రెండు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రదేశాల్లో వరదలు వచ్చే అవకాశం కూడా ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. హైదరాబాద్ వాతావరణ శాఖ సలహా ప్రకారం.. హైదరాబాద్‌లో రోడ్లు, లోతట్టు ప్రాంతాలలో జలమయమవుతాయని.. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని, రోడ్లు తడిచి జారే అవకాశం ఉంటుంది కనుక వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలే ప్రమాదం ఉండగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. డ్రైనేజీ అడ్డుపడడమే కాకుండా కొన్ని గంటలపాటు విద్యుత్, నీరు, ఇతర సామాజిక అవాంతరాలు కూడా కలిగే అవకాశం ఉందని హెచ్చరించింది

### హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించిన జీహెచ్ఎంసీ

జంట నగరాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున హైదరాబాద్ వాసులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. ఈ మేరకు నగరంలో హై అలర్ట్ ప్రకటించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. సహాయం కోసం 9000113667 నంబర్‌ను సంప్రదించాలని తెలిపింది. 70లక్షల మందిని ఎస్ఎంఎస్‌ల ద్వారా అప్రమత్తం చేసింది. మరోవైపు, నగరంలో భారీ వర్ష సూచన నేపథ్యంలో.. ఐటీ ఉద్యోగుల పని వేళల్లో మార్పులను ఈ నెల 27 నుంచి వచ్చే నెల 1 వరకు కొనసాగించాలని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పరకుండా.. 3 దశలుగా విధుల ముగింపు వేళలు ఉండాలని పేర్కొంది. ఫేజ్-1 మధ్యాహ్నం 3 గంటలకు.. : ఐకియా నుంచి సైబర్ టవర్స్ దారిలోని సంస్థలు, రహేజా మైండ్‌స్పేస్‌లోని కంపెనీలు, టీసీఎస్, హెచ్ఎస్‌బీసీ, డెల్, ఫీనిక్స్, ఒరాకిల్, క్వాల్‌కామ్, టెక్ మహీంద్ర, పూర్వా సమ్మిట్‌లోని కంపెనీలు. ఫేజ్-2 సాయంత్రం 4 గంటలకు.. : ఐకియా, బయోడైవర్సిటీ, రాయదుర్గం సమీప ప్రాంతాల్లోని నాలెడ్జ్ సిటీ, నాలెడ్జ్ పార్క్, టీహబ్, గెలాక్సీ, ఎల్‌టీఐ అండ్ ట్విట్జా, కమర్జోమ్, ఆర్.ఎం.జడ్ నెక్సిటీ, స్కైవ్యూ, దివ్యశ్రీ ఓరియన్, అసెండాస్, ఇతర కంపెనీలు. ఫేజ్-3 మధ్యాహ్నం 3-6 గంటల మధ్య: మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో, సెంటారస్, బ్రాడ్‌వే, విర్టుసా, బీఎస్ఆర్ ఐటీపార్క్, ఐసీఐసీఐ, వేవ్‌రాక్, అమెజాన్, హనీవెల్, హిటాచీ, సత్వా క్యాపిటల్, క్యాప్ జెమిని, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, క్యూసిటీ, డీఎల్ఎఫ్, ఇతర ఐటీ పార్కుల్లోని కంపెనీలు.

### గోదావరికి పోటెత్తిన వరద.. భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం వద్ద గోదావరికి వరద పోటెత్తుతోంది. గంటగంటకు గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు 44.4 అడుగుల మేర నీరు చేరినట్లు అధికారులు తెలిపారు. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి నీటిమట్టం మరో నాలుగు అడుగులు పెరిగి 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి నుంచి 9,92,794 క్యూసెక్కుల వరద దిగువకు ప్రవహిస్తోంది. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు.

### తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరద

మరోవైపు, తాలిపేరు ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో.. దిగువప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రియాంక సూచించారు. తాలిపేరు నుంచి దిగువకు 2 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. లోతట్టుప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముంపుప్రాంత గ్రామాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. అలాగే, భద్రాచలం-చర్ల రోడ్డుపై రాకపోకలు నియంత్రించాలని స్పష్టం చేశారు.

### తుంగభద్ర డ్యామ్‌కు లక్ష క్యూసెక్కుల వరద

కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తుతోంది. ఉత్తర, దక్షిణ కన్నడ ప్రాంతాల నుంచి తుంగభద్ర జలశయానికి లక్ష క్యూసెక్కుల వరద చేరుతోంది. బుధవారం డ్యాంలోకి 1,08,019 క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో 198 క్యూసెక్కులు నమోదైంది. డ్యాంలో గరిష్ట నీటి నిల్వ 105.788 సామర్థ్యం ఉండగా.. ప్రస్తుతం 40.136 టీఎంసీ నీటిమట్టం ఉంటుంది. డ్యామ్‌లో 1633 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టానికి గానూ 1611.27 నీటిమట్టం ఉన్నట్లు డ్యామ్ సెక్షన్ అధికారి రాఘవేంద్రరావు తెలిపారు. ఎగువ నుంచి వరద మరింత పెరిగే సూచనలు ఉన్నాయని, ఈ నెల చివరి నాటికి తుంగభద్ర డ్యాం నిండే అవకాశం ఉందని ఆయన తెలిపారు. టీబీ డ్యాంకు ఆశించిన మేరకు వరద చేరుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

అలర్ట్, రత్నగిరి, రాయ్ గఢ్‌లకు 'రెడ్' అలర్ట్‌ను ముంబయి ప్రాంతీయ వాతావరణ కేంద్రం జారీ చేసింది. అక్కడ గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నా. దీంతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహారాష్ట్రలోని రాయ్ గఢ్ జిల్లాలో బుధవారం ఉదయం 10 గంటల వరకు సగటున 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలకు బుధవారం కలెక్టర్ డాక్టర్ యోగేష్ మహసే సెలవు ప్రకటించారు. మరోవైపు ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో ఇది నెమ్మదిగా వాయువ్య దిశగా కదులుతుందని పేర్కొంది.

## దంచికొట్టిన భారీ వర్షం..

అమరావతి, జూలై 26 (మనం న్యూస్): ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలో బలపడిన అల్పపీడనం. వాయుగుండంగా మారే అవకాశంఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది నెమ్మదిగా వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఏపీలో మరో మూడు రోజులు విస్తారంగా వర్షాలు. పడనున్నాయని ఐఎండి పేర్కొంది. రానున్న 48 గంటల పాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయ్యింది. మిగిలిన జిల్లాలో రానున్న రెండు రోజులు మోస్తారు నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయంటున్న వాతావరణ శాఖ వెల్లడించింది. కర్నూలు, నంద్యాల, పల్నాడు, ఎన్టీఆర్, పశ్చిమ, అల్లూరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. అలాగే శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, అల్లూరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. విశాఖ, అనకాపల్లి, కాకినాడ, తూ.గో, ప.గో, కోనసీమ, ఏలూరు, కష్టా, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం. ఉందని వాతావరణం శాఖ తెలిపింది.

### కృష్ణమ్మకు జలకళ..

గత కొన్ని రోజులుగా కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణమ్మ జలకళ సంతరించుకుంది. ఎగువ నుంచి భారీగా వరదనీరు వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ అన్నిగేట్లను ఎత్తి దాదాపు లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి 1.20లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు నీరు విడదల చేయడం ఇదే తొలిసారి. భారీ వర్షాల కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో విద్యాసంస్థలకు బుధవారం సెలవు ప్రకటించారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేల సంఖ్యలో మిస్సింగ్ కేసులు

న్యూఢిల్లీ, జూలై 26 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బాలికలు, మహిళల అదృశ్యంపై కేంద్ర ప్రభుత్వం కీలక విషయాలు వెల్లడించింది. రాజ్యసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేల సంఖ్యలో బాలికలు, మహిళలు అదృశ్యమవుతున్నారని హోంశాఖ వెల్లడించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో గత మూడేళ్లలో 72,767మంది అదృశ్యం అయినట్టు పార్లమెంట్‌కు నివేదించింది. వీరిలో 15,994 బాలికలు, 56,773 మంది మహిళలు ఉన్నట్టు తెలిపింది. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో మహిళలు అదృశ్య మవుతున్న కేసులు ఏటేటా పెరుగుతున్నాయని కేంద్రంనివేదికలో వెల్లడించింది.

### మూడేళ్లలో ఏపీలో..

2019 నుంచి 2021 వరకు మూడేళ్లలో ఏపీలో మొత్తం 7,928 మంది బాలికలు, 22,278 మహిళలు అదృశ్యమయ్యారని పేర్కొంది.
2019లో 2,186 మంది బాలికలు, 6,252 మంది మహిళలు
2020లో 2,374 మంది బాలికలు, 7,057 మంది మహిళలు
2021లో 3,358 మంది బాలికలు... 8,969 మంది మహిళలు అదృశ్యం అయినట్లు తెలిపిన కేంద్ర హోంశాఖ

### మూడేళ్లలో తెలంగాణలో..

2019 నుంచి 2021 వరకు మూడేళ్లలో తెలంగాణలో 8,066 మంది బాలికలు, 34,495 మహిళలు అదృశ్యం అయ్యారని కేంద్రం తెలిపింది.
2019లో 2,849 మంది బాలికలు, 10,744 మంది మహిళలు
2020లో 2,232 మంది బాలికలు, 10,917 మంది మహిళలు
2021లో 2,994 మంది బాలికలు, 12,834 మంది మహిళలు అదృశ్యం అయ్యారని కేంద్రం వెల్లడించింది.

## దేశానికే అదర్శంగా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ శివకుమార్, గుండప్ప, ఉమాకాంత్ పాటిల్, విజయ్ కుమార్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వనమా హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు

### సుప్రీంకోర్టు వెళ్లేందుకు సమయం ఇవ్వాలన్న వనమా



హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్): తన ఎన్నిక చెల్లదంటూ ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని హైకోర్టులో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు వెళ్లేందుకు తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు అత్యవసర పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వు చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు మంగళవారం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. తప్పుడు వివరాలతో వాస్తవాలను దాచి ఎన్నికల అఫిడవిట్ సమర్పించినందుకు శిక్షగా ఆయనకు రూ.5 లక్షల జరిమానా విధించింది. దీంతోపాటు పిటిషనర్ జలగం వెంకట్రావు కోర్టు ఖర్చులను కూడా చెల్లించాలని ఆదేశించింది. జలగం వెంకట్రావు 2018 డిసెంబరు 12 నుంచి కొత్తగూడెం ఎమ్మెల్యేగా కొనసాగుతారని ప్రకటించింది. 2018 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచిన వనమా వెంకటేశ్వరరావు (అనంతర కాలంలో ఆయన భారాసలో చేరారు) ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ తెరాస తరపున పోటీ చేసిన జలగం వెంకట్రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ జి.రాధారాణి సుదీర్ఘ విచారణ చేపట్టి మంగళవారం 84 పేజీల తీర్పును వెలువరించారు. మరోవైపు, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను జలగం వెంకట్రావు ఇవాళ కలిశారు. వనమా ఎన్నిక చెల్లదన్న హైకోర్టు తీర్పు ప్రతులను ఆయనకు అందజేశారు.

## మోదీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానం..

న్యూఢిల్లీ, జూలై 26 : మణిపూర్ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) బుధవారం నోటీసులు సమర్పించాయి. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదించారు. స్పీకర్ ఇప్పుడు చర్చ తేదీని త్వరలో ప్రకటిస్తారు. లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోయ్ లోక్‌సభ సెక్రటరీ జనరల్ కార్యాలయానికి నోటీసు ఇచ్చారు. అవిశ్వాస తీర్మానం కోసం ప్రత్యేక నోటీసును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఫ్లోర్ లీడర్ నాగేశ్వర్ రావు స్పీకర్‌కు సమర్పించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నేతత్వంలో బీఆర్ఎస్ ఉన్న సంగతి తెలిసిందే. అవిశ్వాస తీర్మానం సభా వేదికపై ప్రభుత్వ మెజారిటీని సవాలు చేయడానికి ప్రతిపక్షాన్ని అనుమతిస్తుంది. తీర్మానం ఆమోదించబడితే, ప్రభుత్వం రాజీనామా చేయాల్సి ఉంటుంది. మణిపూర్‌లో జరిగిన హింసాకాండను ఉపయోగించి బీజేపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు నుంచి మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై ప్రధాని మోదీ మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 20న ప్రారంభమయ్యాయి. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై ప్రధాని మోదీ సభలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నేతలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం మండిపడ్డారు. మణిపూర్! మణిపూర్ నినాదాల మధ్య అమిత్ షా మాట్లాడుతూ.. 'ఇప్పుడు ఎవరు నినాదాలు చేస్తున్నా, వారికి ప్రభుత్వంపై లేదా సహకారంపై ఆసక్తి లేదు. వారికి దళితులపై లేదా మహిళల సంక్షేమంపై ఆసక్తి లేదు.. నేను పునరుద్ఘాటించాలనుకుంటున్నాను. ఏ రకమైన సుదీర్ఘ చర్చకైనా నేను సిద్ధంగా ఉన్నాను.' అని అమిత్ షా పేర్కొన్నారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో వైరల్‌గా మారిన నేపథ్యంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ఒకరోజు ముందు అంటే జూలై 19న మే 4న వీడియో వైరల్‌గా మారింది.

## దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా..

న్యూఢిల్లీ, జూలై 26 : బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి కూడా అధికారంలోకి వస్తుందని.. ఆ సమయంలో భారత్ ప్రపంచంలోనే మూడో ఆర్థికశక్తి ఘనతను సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. గతంలో ఎన్నడూ ఊహించని రీతిలో భారత్ ఎన్నో విజయాలు సాధిస్తోందన్న ఆయన.. భారత్ అభివృద్ధి ప్రయాణం ఆగదన్నారు. మంగళవారం ఢిల్లీ ప్రగతి మైదాన్‌లో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కమ్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. 'జీ-20' శిఖరాగ్ర సదస్సుకు వేదిక కానున్న ఈ కన్వెన్షన్ సెంటర్‌కు 'భారత్ మండపం'గా నామకరణం చేశారు. ప్రజాస్వామ్యానికి భారత్ మాతృమూర్తి అనే విషయాన్ని యావత్ ప్రపంచం అంగీకరిస్తోంది. కొత్తగా నిర్మించిన 'భారత్ మండపం' మన దేశ సత్తాను ప్రపంచానికి చాటి చెబుతుంది. సమావేశాల టూరిజానికి 'భారత్ మండపం' ఊతమిస్తుంది. దేశంలో అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కొన్ని వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయి. గతంలో ఎన్నడూ ఊహించని రీతిలో భారత్ ఎన్నో విజయాలు సాధిస్తోంది. ఉన్నతంగా ఆలోచించండి, గొప్ప కలలను కనండి, అందుకు తగినట్లుగా కార్యచరణను ఆచరించండి' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఏ ఒక్క భారతీయుడు కూడా పార్లమెంటు నూతన భవనాన్ని గొప్పగా చెప్పుకోకుండా ఉండలేరని మోదీ అన్నారు. పని చేసే విధానాన్నే కాకుండా పని వాతావరణాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియం త్వరలో ఢిల్లీలో ఏర్పాటు కాబోతోందన్నారు. 2014లో ఢిల్లీ ఎయిర్‌పోర్టు ప్రయాణికుల సంఖ్య 5కోట్లు ఉండగా.. ఇప్పుడది రూ.7.5కోట్లకు పెరిగిందని గుర్తు చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వస్తుందని.. అదే సమయంలో భారత్ ప్రపంచంలోనే మూడో ఆర్థికశక్తిగా ఘనతను సాధిస్తుందన్నారు. భారత్ అభివృద్ధి ప్రయాణం ఆగదని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ అధ్యక్షతన జరుగుతోన్న ప్రతిష్ఠాత్మక 'జీ-20' శిఖరాగ్ర సదస్సుకు ప్రగతి మైదాన్లో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కమ్ కన్వెన్షన్ సెంటర్ వేదిక కాబోతోంది. ఈ వేదికకు భారత్ మండపంగా నామకరణం చేశారు. ఢిల్లీలో 123 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు రూ.2,700 కోట్ల వ్యయంతో ఈ కన్వెన్షన్ సెంటర్‌ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారు. సెప్టెంబర్‌లో జరిగే జీ20 సదస్సుకు ఆయా దేశాధినేతలతో పాటు భారీ సంఖ్యలో విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారు. జీ20 సదస్సు ప్రారంభ వేడుకకు కేంద్ర కేబినెట్ మంత్రులతో పాటు పారిశ్రామిక, సినీ తదతర రంగాలకు చెందిన దాదాపు 3వేల మందికి పైగా అతిథిలు హాజరయ్యే అవకాశం ఉంది. విపక్షాలు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా ప్రజాభిమానం తిరస్కరించిన ముఖాలు మాత్రం అలాగే ఉంటాయన్నారు. ప్రతిపక్షాలపై దాడి చేస్తూ, నెగెటివ్ ఆలోచనాపరులు దాని నిర్మాణాన్ని ఆపడానికి చాలా ప్రయత్నాలు చేశారని.. కానీ అవేవీ ఫలించలేదని అన్నారు. వారు కోర్టుల చుట్టూ కూడా తిరిగారు.. కానీ భారతదేశ ప్రజలు దానిని పూర్తి చేశారు. విధి నిర్వహణలో కూడా అనేక ఆటంకాలు ఎదురయ్యాయని గుర్తు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత రికార్డు స్థాయిలో మూడోసారి కూడా మన ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. విపక్షాలు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా ప్రజాభిమానం తిరస్కరించిన ముఖాలు మాత్రం అలాగే ఉంటాయన్నారు. ఈ ఉదయం ఆయన క్యాంపస్‌లో వేద మంత్రోచ్ఛారణలతో ప్రార్థనలు చేశారు.

## ఇది నా హక్కులకు భంగం

న్యూఢిల్లీ, జూలై 26 : మణిపూర్ హింసపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో వివరణ ఇవ్వాలని విపక్ష సభ్యులు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో రాజ్యసభలో మాట్లాడుతున్న క్రమంలో మైక్ కట్ చేయడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అది తన ఆత్మాభిమానాన్ని సవాలు చేయడమేనన్న ఆయన.. ఛైర్మన్ అనుమతితో మాట్లాడుతున్నప్పటికీ మైక్ కట్ చేయడం తనను అవమానించడమేనన్నారు. బుధవారం ఉదయం ఎగువసభ ప్రారంభమైన తర్వాత మాట్లాడిన మల్లికార్జున ఖర్గే.. పలు అంశాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాని చెప్పారు. 267కింద 50మంది నోటీసులు ఇచ్చినప్పటికీ పార్లమెంటులో మాట్లాడేందుకు నాకు అవకాశం రాలేదు. కనీసం నేను మాట్లాడేటప్పుడైనా.. అది పూర్తికాకుండానే నా మైక్‌ను ఆఫ్ చేశారు. ఇది నా హక్కులకు భంగం కలిగించడమే. ఇది నాకు అవమానకరమే. వాళ్లు నా ఆత్మగౌరవాన్ని సవాలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ సభ నడుస్తుందనుకుంటే.. అది ప్రజాస్వామ్యం కాదనే నేను భావిస్తా' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బుధవారం సభలో చోటుచేసుకున్న వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ అధికార పక్షం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత అలా మాట్లాడిన వెంటనే విపక్షసభ్యులు ఆయనకు మద్దతుగా నిలిచి నినాదాలు చేశారు. దీంతో అధికార పార్టీ సభ్యులు కూడా 'మోదీ మోదీ' అంటూ ప్రతి నినాదాలు చేయడంతో సభ మొత్తం గందరగోళంగా మారింది. ఈ నేపథ్యంలో సభను క్రమపద్ధతిలోకి తీసుకురావాలని విపక్షనేత ఖర్గేతో పాటు సభాపక్షనేత పీయూష్ గోయల్‌కు ఛైర్మన్ జగ్దీప్ ధన్ఖడ్ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఇరుపక్షాల సభ్యుల నినాదాలతో ఎగువసభ హోరెత్తిపోవడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు. మణిపుర్ అంశం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. దానిపై చర్చకు సిద్ధమేనని కేంద్రం చెబుతుండగా.. ప్రధాని మోదీ ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో ఉభయ సభల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ క్రమంలో విపక్షాలు తమ విలువైన సహకారాన్ని అందించాలంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అభ్యర్థనకు బదులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. అమిత్ షా మాటలకు, చేతలకు పొంతన ఉండదని విమర్శలు చేశారు. 'మీ దగ్గరి నుంచి వచ్చిన లేఖ వాస్తవరూపంలో ఉన్నది కాదు. అందులోని పదాలకు, మీ చేతలకు ఎంతో తేడా ఉంటుంది. ప్రభుత్వం అసహనంతో ఉంది. పార్లమెంట్‌లో దాని అభిప్రాయాలను రుద్దాలని చూస్తోంది. మణిపుర్‌పై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని మేం కోరుతున్నాం. దాని తర్వాత చర్చ జరగాలి' అని ఖర్గే ఆ లేఖలో స్పష్టం చేశారు. గత కొంతకాలంగా మణిపుర్‌లో జాతుల మధ్య వైరం నడుస్తోంది. ఈ క్రమంలో ఇద్దరు మహిళలపై జరిగిన అమానుష దాడికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అయింది. అది దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఇక మే నెల ప్రారంభం నుంచి అక్కడ జరుగుతోన్న ఘర్షణల్లో దాదాపు 150 మంది మృతి చెందారు.

## 30న పాలమూరు ప్రజాభేరి

(మొదటిపేజీ తరువాయి)

జనంపై కురిపించిన హస్తం పార్టీ.. కొల్లాపూర్‌లో మహిళా డిక్లరేషన్ ద్వారా వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేయనుంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా.. గతంలో ఎప్పుడు లేని విధంగా మహిళా డిక్లరేషన్ ఉండబోతోందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అందులో భాగంగా కొల్లాపూర్ సభకు పెద్ద ఎత్తున మహిళలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పాలమూరు ప్రజాభేరి విజయవంతానికి ఇప్పటికే జిల్లాలోని 14నియోజకవర్గాలకు సీనియర్ నేతలతో బాధ్యులను ప్రకటించిన పీసీసీ.. ప్రత్యేక బాధ్యులుగా మహిళా నాయకురాళ్లను నియమించనుంది. మహిళా డిక్లరేషన్‌తో పాటు.. పలు ప్రజాకర్షక హామీలను కొల్లాపూర్ సభ ద్వారా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి జూపల్లి కష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఆయన కుమారుడు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి సహా వనపర్తి జిల్లా నుంచి పెద్దసంఖ్యలో నేతలు ఆ సభ ద్వారా కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. కొత్తగా చేరుతున్న నేతలు, ఇన్నేళ్లు పార్టీకి సేవచేసిన నేతల మధ్య విభేదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతా కలసికట్టుగా శ్రమించి సభను విజయవంతం చేయాలని.. తద్వారా కాంగ్రెస్ బలాన్నిచాటాలని ఏఐసీసీ నాయకులు రాష్ట్ర నాయకత్వానికి సూచించింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అన్ని నియోజకవర్గాల్లోనూ ఒకరి కంటే ఎక్కువ మంది ఆశావహులున్నారు. ఎన్నికల్లో టికెట్ దక్కుతుందన్న ఆశతో పార్టీకి సేవలు చేస్తూ వస్తున్నారు. ఎన్నికలకు ముందు కొత్తనేతల చేరికతో వారిలో గందరగోళం మొదలైంది. పాత వాళ్లకే టిక్కెట్లు ఇవ్వాలన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని నియోజకవర్గాల్లోనూ విభేదాల్ని పక్కనపెట్టి సభ విజయవంతంపై దష్టి సారించేలా నాయకత్వం చర్యలు చేపట్టింది.

## కోర్టు నన్ను ఎమ్మెల్యేగా గుర్తించింది

హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్): కొత్తగూడెం నియోజకవర్గంలో కీలక పరిణామం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఎన్నికలు జరిగిన నాలుగున్నరేండ్ల తర్వాత ఎట్టకేలకు జలగం వెంకట్రావ్ గెలిచారు. ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వర్‌రావు ఎన్నిక చెల్లదన్న హైకోర్టు, జలగం వెంకట్రావ్ నే ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. ఈ నేపథ్యంలో జలగం వెంకట్రావ్ బుధవారం ఉదయం అసెంబ్లీ సెక్రటరీని కలిశారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పు కాపీని అసెంబ్లీ సెక్రటరీకి జలగం అందించారు. ఈ క్రమంలో తనను ఎమ్మెల్యేగా గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా జలగం మీడియాతో మాట్లాడుతూ.. కోర్టు నన్ను ఎమ్మెల్యేగా గుర్తించింది. ఈ క్రమంలోనే కోర్టు తీర్పు ప్రకారం.. నన్ను ఎమ్మెల్యేగా గుర్తించాలని స్పీకర్, అసెంబ్లీ సెక్రటరీని కలిసి కోరాను. 2014లో నేను ఏ ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీలో చేరానో అదే విధంగా ఇప్పుడు కూడా పార్టీ కోసం శ్రమిస్తాను అని స్పష్టం చేశారు. నా నియోజకవర్గంలో ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. నేను పార్టీలోనే ఉన్నాను. కేసీఆర్.. నన్ను పిలిచిన ప్రతీసారి నేను కలవడం జరిగిందన్నారు. నేను బీఆర్ఎస్ బీ ఫామ్ మీదనే గెలిచాను అని వెల్లడించారు. ఇదే సమయంలో ఈరోజు సాయంత్రం సీఈవో వికాస్ రాజ్‌ను కలవనున్నట్టు వెంకట్రావ్ కలవనున్నారు. ఇదిలా ఉండగా.. 2018లో వనమా వెంకటేశ్వర్‌రావు ఈసీకి సమర్పించిన ఎలక్షన్ అఫిడవిట్‌లో తప్పులను దొరకబట్టిన జలగం, నాలుగేండ్లుగా న్యాయపోరాటం చేసిన విషయం తెలిసిందే.

## నిండులా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్

### గేట్లను ఎత్తడానికి సిద్ధమవుతున్న అధికారులు

### పరివాహక ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక జారీ

హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్): ఎగువన మహారాష్ట్రతో పాటు నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిండుతుండడంతో ప్రాజెక్ట్ గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. అతిభారీ వర్ష సూచన కారణంగా ఏక్షణం లోనైనా ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి గోదావరి నదిలోకి నీటిని వదిలే అవకాశం ఉందని ప్రాజెక్ట్ డ్యాం సైట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పరివాహక గ్రామాలలో దండోరా వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు, గొర్రెలు, మత్స్యకార్మికులు, రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రకటించారు.

# వంతులవారీ వీఆర్ఏలను అలాగే కొనసాగించాలి

- ఒక్కరికే పట్టా ఇస్తే మిగిలిన వారి పరిస్థితి ఏంటి?
- మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం





మిరుదొడ్డి, జూలై 26, మనం న్యూస్: వంతులవారీగా పని చేస్తున్న విఆర్ఏలను అదేవిధంగా ఉంచాలని మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. బుధవారం వంతులవారీ విఆర్ఏలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు రోడ్డుపై సుమారు గంట సేపు బైఠాయించారు. గజ్వేల్–దుబ్బాక రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ధర్నాను విరమింపజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం మాట్లాడుతూ జీఓ నెం. 81ను వెంటనే రద్దు చేయలని డిమాండ్ చేశారు. అసలుదారులకు పట్టా ఇస్తే వాటాదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందన్నారు. ఒక తండ్రికి పుట్టిన నలుగురు కొడుకులలో ఒకరికి మాత్రమే కడుపు నింపితే మిగిలిన ముగ్గురి పరిస్థితి ఏంటన్నారు. ఇన్ని సంవత్సరాలుగా కలిసి ఉంటూ వాటాల ప్రకారం విఆర్ఏలుగా కొనసాగుతూ జీవనాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు. అలాకాకుండా అసలుదారులకే సీఎం కేసీఆర్ పట్టం కట్టడం సరికాదన్నారు. విఆర్ఏల పక్షాన 81 జీఓ రద్దు చేసే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కలిసి ఉన్న వారిలో చిచ్చు పెట్టే జీఓలను విడుదల చేయడం సరికాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు నాగరాజు, ఐలయ్య, రాములు, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించలేని ప్రధాని రాజీనామా చేయాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



చేర్యాల, జూలై 26, మనం న్యూస్: మణిపూర్ రాష్ట్రంలో హింసకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని, హింసను అదుపు చేయలేని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, అల్లర్లను నిరసిస్తూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని అంగడి బజారు జాతీయ రహదారి వద్ద ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో హింసకు ఆ రాష్ట్ర బీజేపి సీఎం బీరేణ్ సింగ్, ప్రధాని మోదీలే కారణమన్నారు. సభ్యసమాజం తలదించుకునేలా ఇలాంటి హింసలు, మహిళలపై క్రూరమైన దాడులు జరగడం సిగ్గుచేటన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్షలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ఈరి భూమయ్య, మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్‌రెడ్డి, గూడెపు సుదర్శన్, ఈరు మల్లయ్య, నంగి కనకయ్య, సిద్ధిరాం భద్రయ్య, కర్రె సత్తయ్య, కొమ్మ రాజుల తిరుపతి, కొలిపాక రాములు, మల్లవ్వ, రాజవ్వ, సత్తవ్వ, ప్రమీల, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- సిఐటియు మండల కార్యదర్శి మద్దెల అంజయ్య



మిరుదొడ్డి, జూలై 26, మనం న్యూస్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు మండల కార్యదర్శి మద్దెల అంజయ్య అన్నారు. బుధవారం రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 21 రోజుకు చేరుకోవడంతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దే కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇదే రీతిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తే కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడానికి వెనుకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సురేందర్, కుమార్, లక్ష్మణ్, నర్సవ్వ, పోచయ్య, మైసయ్య, రాములుతోపాటు ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటిని కాచి చల్లార్చుకొని వినియోగించుకోవాలి



మిరుదొడ్డి, జూలై 26, మనం న్యూస్: భారీ వర్షాల వల్ల మిషన్ భగీరథ నీరు కొంచెం రంగు కలిగి రావడం జరుగుతుందని ఎంపిటిసి సుతారి నర్సింలు అన్నారు. బుధవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాలకు ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో వరద వల్ల కోమటి బండ ద్వారా సరఫరా అయ్యే మిషన్ భగీరథ తాగునీరు రంగునీళ్లుగా రావడం జరుగుతుందన్నారు. ఈ నీటిని వేడి చేసి చాల్లార్చిన తర్వాతనే తాగాలని ప్రజలకు సూచించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

- బీజేపి మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్



దౌల్తాబాద్, జూలై 26, మనం న్యూస్: ఇటీవల కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినట్లు బీజేపి మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్ అన్నారు. బుధవారం రోజున దౌల్తాబాద్ మండల పరిధిలోని అహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన పఠాన్ నన్నిఖాన్‌కు పోతరాజు కి షన్ చేతుల మీదుగా రూ. 80 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటే దానికి సంబంధించిన బిల్లులు తమకుగాని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో కానీ అందిస్తే ఎమ్మెల్యే చొరవతో బాధితులు లబ్ది పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు భూపాల్‌రెడ్డి, కార్యకర్తలు అనిల్‌రెడ్డి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి సైన్స్ అండ్ టెక్నాలజీ కీలకం

- రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి



నిజామాబాద్, జూలై 26 (మనం న్యూస్) భారతదేశ అభివృద్ధి లో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ కీలకమని, సైన్స్ అండ్‌టెక్నాలజీ అభివద్ధికి నూతన, వినూత్న ఆవిష్కరణలు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలంగాణ విశ్వవిద్యాలయంరిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో బుధవారం ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అనే అంశంపై జాతీయ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వ విద్యాలయ రిజిస్టర్ ఆచార్య ఎంయాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యువ విద్యార్థి మేధావులు ముందుకు వచ్చి పరిశోధనలు కొనసాగించాలని పేర్కొన్నారు.విద్యార్థులకు ఆర్థికంగా సహకరించడానికి డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలు ముందు కొస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటె లెక్చువల్ ప్రాపర్టీ అంశంపై తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్టు సైంటిస్ట్ డా రాధిక వంగాల ఇంటె లెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, పేటెంట్స్, కాఫీ రైట్స్‌పై విద్యార్థులు ఏవిధంగా సాధించాలో వివరంగా తెలిపారు. డా. శాంతా కుమారి మాట్లాడుతూ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ విషయంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క పాత్రపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ డైరెక్టర్ డా వి.వాసం చంద్రశేఖర్ ఫార్మాస్టికల్ కెమిస్ట్రీ విభాగ అధ్యాపకులు డా.శిరీష బోయపాటి,డా.మవురపు సత్యనారాయణ,డా. ప్రసన్న శీలా,అధ్యాపకులు డా.రామేశ్వరరెడ్డి, రమ్యశ్రీ, నరసయ్య, డా.అపర్ణ పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలన
- పంట కాలువలు మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరా, జులై 26(మనం న్యూస్): వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న పరిస్థితి దాపురించిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కాలువలు మరమ్మతులకు నోచుకోక సాగునీరు ముందుకు సాగే అవకాశం లేదని అన్నారు, వైరా మున్సిపాలిటీ పరిధిలో చెత్త డంపింగ్ ప్రధాన కాలువలు లో వేయడం వల్ల పశువులు నీరు త్రాగడం వల్ల జబ్బు బారిన పడేందుకు అవకాశం ఉంది అని అన్నారు, అనేక గ్రామాల్లో కాలువలు నీరు ప్రజలు అవసరాలు కోసం వినియోగించడం జరుగుతుంది అని అన్నారు వైరా మున్సిపాలిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పంట కాలువలలో చెత్త డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు పంట కాలువలు మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని కోరారు. వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్‌ఇరిగేషన్ అధికారులకు వినతివైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని ప్రధాన కాలువలు లో చెత్త డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఇరిగేషన్ డిఇ శ్రీనివాసరావు లకు తెలంగాణ రైతు సంఘం వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, హరి వెంకటేశ్వరావు బెజవాడ వీరభద్రం, పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య, చిత్తారు మురళి, ఇమ్మడి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు వస్తా.. వ్యవసాయ ప్రగతి చూస్తా

హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్): మర్యాదపూర్వకంగా చెన్నైలోని తన నివాసంలో కలిసిన తెలంగాణ వ్యవసాయ శాఖా మంత్రిహా ప్రతినిధి బందానికి స్పష్టంచేసిన హరిత విప్లవ పితామహులు ప్రొఫెసర్ స్వామినాథన్ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 9 ఏళ్లలో తెలంగాణ వ్యవసాయ విజయాలను వివరించాం. మీ స్ఫూర్తితోనే రైతు అనుకూల విధానాలను అమలు చేస్తున్నట్లు తెలిపాం. రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరంటు, సాగునీరు, పంటల కొనుగోళ్ల తీరు, ప్రత్యామ్నాయ పంటల సాగు ఆవశ్యకత, రైతువేదికలు వంటి వాటిని వారి దష్టికి తీసుకెళ్లాం. ఐక్యరాజ్యసమితి వాళ్లు మానవాళిని ప్రభావితం చేసిన 20 బహత్ పథకాలలో తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న రైతుబంధు, రైతుభీమా పథకాలున్నాయి అన్న విషయం వారి దష్టికి తీసుకెళ్లాం అన్ని విషయాలు నాకు తెలుసు, తాను గతంలో చైర్మన్‌గా పనిచేసినట్లు తెలిపారు 98 ఏళ్ల వయసులోనూ వారి ఇంత గొప్ప జ్ఞాపకశక్తి అమోఘం.. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావును పరిచయం చెయ్యగానే గతంలో చూసినట్లు తెలిపారు స్వామినాథన్ గారు తన ఆరోగ్యం కుదుటపడగానే తెలంగాణకు వచ్చి పరిశీలిస్తానని అన్నారు.

98 ఏళ్ల వయసులో వారు స్వయంగా తెలంగాణకు వస్తాను అని చెప్పడమే గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాం ఈ దేశంలో ఉన్న కోట్లాదిమంది ప్రజల ఆకలి తీర్చిన వ్యవసాయ సంస్కరణల, సస్యవిప్లవ పితామహుడు స్వామినాథన్ గారిని ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ మంత్రిగా కలవడం అదష్టంగా, జన్మకు లభించిన సార్ధకతగా భావిస్తున్నాను ఇక్రిషాట్ ఏర్పాటుకు ఆద్యుడు స్వామినాథన్ గారు.. వ్యవసాయరంగంలో వచ్చిన అనేక నూతన ఆవిష్కరణలకు ఐకార్ డైరెక్టర్ గా పనిచేసిన స్వామినాథన్ గారు కారణం వ్యవసాయ విస్తరణ, విద్య, సాంకేతిక పరిజ్ఞానం అన్నింటికీ ఆయనే ఆద్యుడు 2004 యూపీఏ ప్రభుత్వంలో వేసిన వ్యవసాయ కమీషన్ కు నాయకత్వం వహించిన స్వామినాథన్ గారు భారత అవసరాలే కాకుండా ప్రపంచ అవసరాలను తీర్చే దేశం భారతదేశం అని రైతుల ఆదాయం పెరగాలి, వారి ఆదాయం సుస్థిరంగా ఉండాలి అని సూచనలు చేశారు. ఈ దేశంలో రైతుకేంద్రంగా, రైతు విధానాలు కేంద్రంగా దేశంలో గొప్ప మార్పు రావాల్సి ఉన్నది .. ఆ దిశగా దేశం ఆలోచిస్తున్నది . చెన్నై రత్ననగర్ లో హరిత విప్లవ పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ గారిని వారి నివాసంలో కలిసి, అనంతరం స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ సందర్శించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి వెంట రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు, విత్తనాభివద్ది సంస్థ ఎండీ కేశవులు, డిజిటల్ మీడియా డైరెక్టర్ దిలీప్ కొణతంలు ఉన్నారు.

## వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు : రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూలై 26 (మనం న్యూస్): హైదరాబాద్ లో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదలతో ప్రజలు అతలాకుతలం అవుతుంటే ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్ రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గానీ, మునిసిపల్ మంత్రి కేటీఆర్ గానీ ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదన్నారు. కేటీఆర్ పుట్టిన రోజు మోజులో ఉండి ప్రజలను మరచిపోయారని పేర్కొన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కనీసం సమీక్ష చేయడం లేదని మండిపడ్డారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రం మొత్తం అల్లకల్లోలంగా మారిందని తెలిపారు. తీవ్ర వర్షాలతో వాతావరణ శాఖ ఇప్పటికే రాష్ట్రంలో అలెర్ట్ ప్రకటించింది. అయినా కూడా ప్రభుత్వం ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు నానా యాతన పడుతున్నారని వెల్లడించారు. గంటలకొద్దీ రోడ్లపైనే ప్రజలు కష్టాలు పడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ విశ్వనగరంగా అభివర్ణించారని, హైదరాబాద్ డల్లాస్, ఓల్డ్ సిటీ ఇస్తాంబుల్ చేస్తామని ప్రగల్భాలు పలికిన కేసీఆర్, కేటీఆర్ హైదరాబాద్ ను నరక కూపంగా మార్చారని ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాలాలు, వరద ప్రాంతాలకు వెళ్లకూడదని తెలిపారు.పాత భవనాలు, గోడలు, పాడు బడ్డ ఇళ్ల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లలను బయటకు పంపవద్దని పేర్కొన్నారు. రాష్ట్రంలో గతంలో వరదలతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం, పంట నష్టాలు వచ్చాయని తెలిపారు. గత 9 ఏళ్లుగా హైదరాబాద్ లో సౌకర్యాల కల్పన, ప్రజలకు మేలు జరిగే ఒక్క చర్య చేపట్టలేదని విమర్శించారు. ఈ విషయాలపై కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని పిలుపు ఇచ్చారు. బుధ, గురు వారాలలో రెండు రోజులలో ప్రభుత్వం ప్రజలకు సరైన సేవలు అందించి ఆదుకోవాలని సూచించారు. లేకపోతే శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మండల యువజన అధ్యక్షులు హేమ సురేష్



జగదేవ్‌పూర్, జూలై 26, మనం న్యూస్: అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా బిఆర్‌ఎస్‌పార్టీ వింగ్ యువజన నాయకులు, జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షులు హేమ సురేస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు వారాలుగా మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే మాత్రమే బయటకు రావాలన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాలు, ఇళ్లలోని ప్రజలు గ్రామ అధికారుల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. వర్షానికి చిన్న చిన్న కుంటలు, చెరువుల్లో భారీగా నీరు చేరుతుండడంతో నిండుకుండల్లా చెరువులు మారాయన్నారు. నాలుగు రోజుల పాటు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతోపాటు తమ పిల్లలను ఇంట్లో నుండి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పాత మిద్దెలు, గోడల పక్కన ఎవరు నిలబడవద్దని సూచించారు. తడిసిన స్తంభాలను, విద్యుత్ మీటర్లను ముట్టుకోవద్దని, స్విచ్ బోర్డులను తాకవద్దని, పొడిగా ఉన్న చిన్న కర్రతో లేదా ప్లాస్టిక్ వస్తువుతో స్విచ్‌లు వేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాయకులు, అధికారులు అందుబాటులో ఉండాలన్నారు

## వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లు



కొండపాక, జూలై 26, మనం న్యూస్: కొండపాక మండల పరిధిలో గత వారం రోజులుగా కురు స్తున్న భారీ వర్షాలకు ఇండ్లు పాక్షికంగా దెబ్బ తిన్న ట్లు కొండపాక తహసీల్దార్ తెలిపారు. గతవారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల వ్యాప్తంగా 15 ఇండ్లు కూలి పోయినట్లు తెలి పారు. వర్షాల కారణంగా పాక్షికంగా దెబ్బ తిన్న, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## దుబ్బాక ఎస్ఐగా గంగరాజు నియామకం

- ఉత్వర్వులు జారీ చేసిన సిపి శ్వేత



దుబ్బాక, జూలై 26, మనం న్యూస్: దుబ్బాక నూతన ఎస్ఐగా వి. గంగరాజు నియా మకం అయినట్లు సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో దుబ్బాకలో పని చేసిన బత్తుల మహేందర్ పదోన్నతిపై హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో అక్బర్ పేట భూంపల్లి ఎస్ఐగా పని చేస్తున్న గం గరాజును దుబ్బాకకు బదిలీ చేస్తున్నట్లు, త్వరలో దుబ్బాకలో బాధ్యతలు చేపట్టనున్నట్లు పోలీస్ కమీషనర్ శ్వేత తెలిపారు.

## మున్నూరు కాపు సంఘానికి నిధులు మంజూరు

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల




నిజామాబాద్ ,జూలై 26(మనం న్యూస్) : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా బాల హనుమాన్ మున్నూరు కాపు సంఘం భవనం నిర్మాణం కొరకు 10 లక్షల రూ.లు ఎమ్మెల్యే కోట సి.డి.పి.నిధులు మంజూరు చేశారు. బాల హనుమాన్ మున్నూరుకాపు సంఘం సభ్యులకు క్యాంపు కార్యాలయంలో ప్రొసీడింగ్ కాపీని అందచేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్,సభ్యులు బొల్లం నరేందర్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి వికాసం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి, జూలై 26, మనం న్యూస్: జిల్లాలో గిరి వికాసం పథకం కింద నిర్దేశించిన లక్ష్యాన్ని వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో గిరి వికాసం పథకం అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 261 బ్లాక్ యూనిట్లకు 545 మంది లబ్దిదారులకు బోరు బావులు తవ్వించేందుకు సర్వే నిర్వహించి మొత్తం 218 బోర్ పరిపాలన అనుమతులు మంజూరు చేశామని అందులో 158 పూర్తి కాగా మరో 60 బోరు బావులు పెండింగ్ లో ఉన్నాయని అధికారులు వివరించారు. గిరి వికాసం పథకం కింద గిరిజన రైతులకు ఉచితంగా బోరు బావులు తవ్వించే విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు డిమాండ్ నోటీస్ అందించి విద్యుత్ సరఫరా చేయడంలో తీవ్ర జాప్యం చేయడం వలన విద్యుత్ శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరి వికాసం కింద బోర్లు తవ్వకం పూర్తయిన వాటికి అధికారులు విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తు పెడుతున్నప్పటికీ డిమాండ్



నోటీస్ ఇచ్చి విద్యుత్ సరఫరా చేయడంలో అలసత్వం వహించడానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు, వారం రోజులలో విద్యుత్ సరఫరా పనులు డిమాండ్ నోటీసు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోడు భూముల్లో ఆయిల్ పామ్ పంట సాగు చేయుటకు రైతులకు అవగాహన కల్పించాలని, ఆసక్తి గల రైతులను



గుర్తించి ఆయిల్ పామ్ పంట సాగుకు చర్యలు తీసుకోవాలని ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ రివ్యూ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం, అదనపు గ్రామీణ అభివద్ధి అధికారి అవినాష్, అటవీ, విద్యుత్ శాఖ, ఉద్యాన వన, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన భూపాలపల్లి ఎస్పీ



వరంగల్, జూలై 26, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పి కరుణాకర్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుకొని పుష్పా గుచ్చాలను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు అంశాలపై ముచ్చటించుకున్నారు.

## ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా సుమన్ నాయక్



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 26, మనం న్యూస్ : జనగామ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ ఎస్టి సెల్ ప్రెసిడెంట్ నియామక పత్రాన్ని ఆదివాసి చైర్మన్ తేజావత్ ఎల్లయ్య నాయక్ ఇవ్వడం జరిగిందని సుమన్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ సభావాత్ రాములు నాయక్ ఈ పదవికి సహకరించిన పెద్దలు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య టిపిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి టిపిసిసి ఝాన్సీ రెడ్డి టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపూర్ ఇంద్ర లకావత్ ధన్వంతి టిపిసిసి వైస్ చైర్మన్ దొమ్మటి సమ్మయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లపల్లి డాక్టర్ కష్ణ అమత రావు, చేవూరి వినోద్, చిరంజీవి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, అందరికీ నా కతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయడానికి కషి చేస్తాను అని తెలిపారు.

## ఘనంగా శుభాంజలి 14వ వార్షికోత్సవ వేడుకల నూతన కార్యవర్గం ఎన్నిక



లింగాల ఘనపురం, జూలై 26, మనం న్యూస్ : మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో శుభాంజలి మండల సమాఖ్య 14 వ వార్షికోత్సవ వేడుకలు మహిళా సంఘాలు ఘనంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల సమాఖ్య ఆర్థిక లావా దేవీలు సభ్యులకు వివరించారు. అనంతరం డిపిఎం సమ్మక్క మాట్లా డుతూ మండల సమాఖ్య జిల్లా లో ఆదర్శంగా ఉందని, సభ్యులు ఆర్థిక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు దేవరాయి సంధ్య, ఉపాధ్య క్షురాలు అరుణ, కార్యదర్శి జి రేణుక, సహాయ కార్యదర్శి ప్రమీల, డిపిఎం అనిల్, ఎపిఎం శంకరయ్య, రవి, సిసిఎస్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీమతి, మల్లేశం, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక... అధ్యక్షురాలు కాటం రమ్యశ్రీ (బండ్లగూడెం), ఉపాధ్యక్షురాలు ఎల్లమ్మ (వనపర్తి), కార్యదర్శి బెజ్జం సునీత (నెల్లూట్ల), సహాయ కార్యదర్శి ఎన్ లక్ష్మి (నెల్లూట్ల), కోశాధికారి మమత (నాగారం) లు ఎన్నికయారు.

# ముంపు నివారణకు చర్యలు చేపడుతున్న ప్రభుత్వం





- నగర మేయర్ గుండు సుధారాణి
- బల్దియా కమిషనర్‌తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనలు

వరంగల్ టౌన్, జూలై 26, మనం న్యూస్: నగరంలో ముంపు నివారణకు చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వరద తీవ్రత ఉన్న ఎన్‌టిఆర్ నగర్ లో పర్యటించి త్వరలో సమస్య పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నగరంలో చాలా ఏళ్లుగా కొన్ని ప్రాంతాలు ముంపునకు గురిఅవుతున్నాయని, ఇట్టి పరిస్థితులను దష్టిలో ఉంచుకొని బల్దియా ఆధ్వర్యంలో ముందస్తుగా 43 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం 2 కేంద్రాల్లో ప్రజలు ఆవాసం పొందుతున్నారని భవిష్యత్తులో నగరం ముంపు బారిన పడకుండదని ముఖ్యమంత్రి కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ సహకారంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కేసిఆర్, కేటిఆర్ చొరవతో వరంగల్ నగరానికి స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ల నిర్మాణాలకు నిధులు విడుదల చేయడం వల్ల శివనగర్ ప్రాంతంలో పనులు కొనసా గుతున్నాయని, హన్మకొండ పరిధిలో నిధుల కేటాయింపు వల్ల నయీం నగర్ డక్ట్ నిర్మాణం వల్ల అట్టి ప్రాంతం ముంపునకు గురికాలేదని, వరంగల్ ప్రాంతంలో అభివద్ధి పనులు కొనసాగుతూన్నాయని, బల్దియా పరిధి లోని అన్ని నియోజక వర్గాలలో అట్టి పనులు పూర్తయ్యే క్రమంలో ముంపు పరిస్థితి ఉండబోదని, ఎన్‌టిఆర్ నగర్ కు శాశ్వత పరిష్కారం కోసం బొంది వాగు నాలా వద్ద ఫాలింగ్ శ్టట్టర్ ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, వచ్చే వర్షాకాలం లోగా ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన మేయర్, ముఖ్యమంత్రి అందిస్తున్న నిధుల వల్ల స్ట్రాం వాటర్ డ్రైన్ లకు పరిష్కా రం లభించనుందని, 30 సం.ల నుండి సుదీర్ఘ కాలంగా అపరిష్కతంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించగలదని, గతంలో అనేక ప్రభుత్వాలు మారాయని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివద్ధి పనులకు వేల కోట్ల రూపాయలు వెచ్చించడం వల్ల ఎన్నో ప్రాంతాలు అభివృద్ధి చెందాయని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా కీర్తి బార్ ఏరియా, పెరుకవాడ, జన్మభూమి జంక్షన్, చెన్నారెడ్డి కాలనీ ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న మేయర్ పరిష్కరిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సిద్ధం రాజు, ముష్కమల్ల అరుణ సుధాకర్, వస్కుల బాబు తోపాటు సిఎంహెచ్ఓ డా రాజేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డిసిపి ప్రకాష్ రెడ్డి, ఈఈ సంజయ్, ఎంహెచ్ఓ డా జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రవాదుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించండి

- కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్
- అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అప్రమత్తమైన కొయ్యూరు పోలీసులు



మల్హార్, జూలై 26, మనం న్యూస్: నక్సలైట్ల కదలికలు, అనుమానిత వ్యక్తులను గమనించిన పక్షంలో తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ అన్నారు. రేపటి నుండి ఆగస్టు 3 వ తేది వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు కొయ్యూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. పెద్దపల్లి - భూపాలపల్లి జిల్లా సరిహద్దుల్లో బుధవారం నాడు కొయ్యూరు ఎస్ఐ నరేష్ నేతత్వంలో పోలీసు బందం బ్రిడ్జిలను, కల్వర్టులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం నాగులమ్మ క్రాస్ వద్ద పలు వాహ నాలను విస్తతంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల పూర్తి వివ రాలు తెలుసుకున్న అనంతరం వదిలేశారు. సరైన పత్రాలు లేని వాహన దారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ మహమ్మద్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్
- వాగులు, వంకలు, నదుల వద్ద వరద ప్రవాహ ఉదతి ఎక్కవగా ఉన్న దష్ట్యా, వాటి వద్దకి ఎవరు వెల్లద్దు
- రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి, వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను గానీ చేతు లతో తాకవద్దు



భూపాలపల్లి, జూలై 26, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిరంతరం కురుస్తున్న వర్షాల దష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిరంతరం కురుస్తున్న వర్షాల దష్ట్యా జిల్లా పోలీస్ యాత్రగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని, జిల్లా పోలీస్ యంత్రంగం 24 గంటలు అందుబాటులో ఉంటారని సహాయం కోసం డయల్ 100 కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అంధిస్తే నిమిషాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. మానేరు, గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండలని జలాశయాలు, చెరువులు, వాగుల, ప్రాజెక్టుల వద్దకు ఎవరు వెల్లద్దు అని అదేవిధంగా మత్స్య కారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని ఎస్పి సూచించారు. గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసే లలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయే పరిస్థితిలో ఉంటే పోలీస్ వారికి సమాచారం అందిస్తే సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉదతితో రోడ్లు తెగిపోయినా, ఉదతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని ఎస్పీ పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఇతర శాఖ ల అధికారులతో సమన్వయంతో పనిచేసి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షం, బలమైన గాలుల సమయంలో విద్యుత్ తీగలు, స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరం గా ఉండాలని, అలాగే తడి చేతులతో స్విచ్ బోర్డులు ముట్టకోవద్దని పేర్కొన్నారు. అత్యవసరం అయితేనే బయటికి రావాలని ఎస్పీ కరుణాకర్ సూచించారు. ప్రజలందరూ ఈ భారీ వర్షాల దష్ట్యా తగిన జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల విస్తృత వాహన తనిఖీ

వాజేడు, జూలై 26, మనం న్యూస్ : వాజేడు మండల పరిధిలోగల మండపాక గ్రామం వద్ద 163 వ జాతీయ రహదారిపై బుధవారం స్థానిక ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విస్తతంగా వాహన తనిఖీ చేపట్టారు. హైదరాబాద్ వరంగల్ నుండి చత్తీస్గఢ్ వైపు వెళ్తున్న, చత్తీస్గడ్ రాష్ట్రం నుండి వస్తున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు, వాహన పత్రాలను డ్రైవింగ్ లైసెన్స్ లను పరిశీలించి లైసెన్స్ లేని వారు వాహనం నడపరాదని సూచించారు. అనుమానితుల ఆధార్ కార్డులు పరిశీలించి ఎక్కడినుండి వసున్నారు ఏమి పనికి వెళ్తున్నారు అనే విషయాలపై ప్రశ్నించి వదిలేశా రు. ఈ కార్యక్ర మంలో ఎస్సై తో పాటు సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



## పండ్ల తోటల సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

శాయంపేట, జూలై 26, మనం న్యూస్ : హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో ఐదు ఎకురాల్లోపు భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు పండ్ల మొక్కలు పెంచుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ కీర్తి అనిత తెలిపారు. జామ మామిడి నిమ్మ దానిమ్మ సీతాఫలం మునగ కొబ్బరి డ్రాగన్ ఫ్రూట్ సపోటా బత్తాయి అల్లనేరేడు వంటివి పెంచుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఐదు ఎకరాల్లోపు భూమి కలిగి ఉన్న సన్న, చిన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

## విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీను బాబు



కాటారం, జూలై 26, మనం న్యూస్ : కాటారం మండలంలోని గూడూరు గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మెత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గం లోని ప్రజలందరూ పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, ఆనందాలతో, సుభిక్షంగా ఉండాలని ఆ దేవతలను కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్మకూరు రాజయ్య యాదవ్, కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కోడి రవికుమార్, అంగజాల అశోక్ కుమార్, చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

- భారీ స్థాయిలో పట్టుబడిన గంజాయి
- 43 కిలోలు.. పదిలక్షల విలువగల గంజాయి



కాజీపేట, జూలై 26, మనం న్యూస్ : భారీ స్థాయిలో గంజాయి స్మగ్లింగ్కు పాల్పడుతున్న ఇద్దరు గంజాయి స్మగ్లర్స్ ని కాజీపేట ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి సుమారు పది లక్షల విలువచేసే 43 కిలోల ఎండు గంజాయిని కాజీపేట ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, వరంగల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ పర్యవేక్షణలో ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి బుధవారం కాజీపేట రైల్వే స్టేషన్, ఫ్లై ఓవర్, పరిసర ప్రాంతాలలో గస్తీ నిర్వహిస్తున్న సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నాన్ని అడ్డుకొన్న పోలీసులు వారిని పట్టుకుని వారి దగ్గర కనిపించినటువంటి రెండు ట్రావెల్ బ్యాగులలో తనిఖీ చేయగా అది ఎండు గంజాయిగా పోలీసులు నిర్ధారించారు. ఎక్సైజ్ పోలీసులు నిందితులను విచారించగా వారు తాము పాల్పడిన నేరాన్ని అంగీకరించడంతో నిందితుల నుండి సుమారు పది లక్షల విలువ చేసే 43 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అయితే సిఐ చంద్రమోహన్ చెప్పిన వివరాల ప్రకారం నిందితులు లకం అర్జున్, షేక్ సోహెల్ వీళ్లు మహారాష్ట్ర స్టేట్ జాల్నా డిస్టిక్ లోని సాత్నా గ్రామానికి చెందినవారు. వీరు జీవనోపాధి కోసం వారి గ్రామాలలో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో గత ఒక సంవత్సర కాలం నుండి సీలేరు, ఎలమంచిలి, వైజాగ్ ప్రాంతాల నుంచి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి కాజీపేట నుండి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ఎక్కువ ధరకు అమ్ముకుంటారు. ఇందులో భాగంగా నిందితులు జూలై 25 నాడు ఎలమంచిలిలో గంజాయిని కొనుగోలు చేసి ట్రైన్ ద్వారా హైదరాబాదుకు చేరుకొని హైదరాబాదు నుండి ట్రైన్ ద్వారా రాయచోటి లేదా మహారాష్ట్రకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నారు. ఇందులో భాగంగా 43 కిలోల గంజాయితో బయలుదేరి కాజీపేట పరిసర ప్రాంతాలకు దగ్గరకి రాగానే కాజీపేటలో పోలీసుల ఉనికిని గమనించినటువంటి ఇద్దరు నిందితులు కాజీపేట రైల్వే స్టేషన్ కి కొంత దూరంలో ఈ రెండు బ్యాగులను తీసుకొని వారు ట్రైన్ దిగేసి అక్కడ ఉన్నటువంటి చెట్ల పొదలలో బ్యాగులను పెట్టేసి వాళ్ళు అక్కడ కొన్ని గంటలు అక్కడే ఉండి పూర్తిగా చీకటి అయిపోయిన తర్వాత ఎవరు లేని సమయం చూసి తిరిగి హైదరాబాద్ చేరుకొని అక్కడి నుండి రాయచూరు లేదా మహారాష్ట్రకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 25 వ రాత్రి ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్, ఎస్ఐ తిరుపతి సిబ్బంది కలిసి సుమారు రాత్రి 7:00 నుంచి 8:00 గంటల ప్రాంతంలో అట్టి రైల్వే స్టేషన్, ఫ్లై ఓవర్ పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుండగా కాజీపేట ఎక్సైజ్ పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని పట్టుకొని విచారించి వారి వద్ద నుండి సుమారు 10 లక్షలు విలువ చేసి 43 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ తెలిపారు. ఇట్టి నిందితులను గంజాయిని పట్టుకుంటలో చాకచక్యం ప్రదర్శించిన సిఐ చంద్రమోహన్, ఎక్సైజ్ ఎస్ఐ తిరుపతి, ఎస్ఐ సౌమ్య, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కోటి, వీరమల్లు, రషీద్, రవీందర్, వెంకటరమణ ఆయుబ్, లాలయ్య లను ఉన్నతాధికారులు అభినందించారు.

## భారీ వర్షాలతో కూలిన ఇండ్లు



కోటపల్లి, జూలై 26, (మనం న్యూస్): గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పంట పొలాలలోకి నీరు చేరడంతో పంటలు పాడై పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండ లంలోని రాంపూర్, ఇందోల్ గ్రామాలలో వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో, నష్టపరిహారం అందించాలని అందించాలని ఆయా గ్రామాల సర్పంచులు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇచ్చారు.

## గులాబీ పార్టీ పాలనతోనే ప్రతి గడపకు సంక్షేమం

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, జూలై 26, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బుధవారం నాడు కోట్ పల్లి మండల పరిధిలోని నాగ్ సన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ అనిల్, వైయస్సార్సీపి గ్రామ ప్రెసిడెంట్ బీ.అనంతయ్య, కాంగ్రెస్ పార్టీ యువనాయకు జీ.అనిల్, అడివయ్య, పి.రాములు,జీ, శ్రీకాంత్, ఎల్లయ్య, కే.సంగయ్య, వారి అనుచరులు 30 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తి రిమాండ్‌కు తరలింపు



బషీరాబాద్, జూలై 26, మనం న్యూస్ : బషీరాబాద్ మండల కేంద్రంలో గత శుక్రవారం నాడు నమోదైన కేసులో భాగంగా బషీరాబాద్ పోలీస్ వారు వెతుకుతుండగా బుధవారం బషీరాబాద్ బస్టాండ్ లో ఒక వ్యక్తి అనుమానస్పదంగా సంచరిస్తుండగా పోలీస్ వారు అతన్ని పట్టుకొని విచారించగా అతను నా పేరు: సిర్లి సిద్దప్ప, తండ్రి:నాగప్ప, వయసు: 24 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి:కూలి పని, నివాసం: క్యాద్గిరా గ్రామం, బషీరాబాద్ మండలం అని తెలుపగా పోలీస్ వారు దొంగతనం కేసు గురించి విచారించగా అతను తానే ఆ నేరం చేసినట్టు ఒప్పుకున్నాడు ఈ నెల 16న తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో బషీరాబాద్ లో తిరుగుతుండగా పోస్ట్ ఆఫీస్ పక్కన ఉన్న మంగలి షాపు మూసి ఉండడం కనిపించింది ఎలాగైనా డబ్బులు దొంగతనం చేయాలన్న ఉద్దేశంతో మంగళ షాపు తలుపుతాళం గ్రానైట్ రాయితో పగలగొట్టి షాప్ లోకి వెళ్లి షాప్ లోనే ఒక చిన్న డబ్బాలో రూ 7,000 దొంగతనం చేసి అందులో వెయ్యి రూపాయలు ఖర్చు చేసినాడు మిగతా 6000 పోలీస్ వారు పంచుల ఎదుట స్వాధీన పరుచుకొని అతన్ని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచామని బషీరాబాద్ ఎస్ఐ వేణు గోపాల్ గౌడ్ తెలిపారు.

## ప్రజారోగ్యంపై చిత్తశుద్ధి ఉంటే.. తక్షణమే గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముకుంద రెడ్డి

హుజురాబాద్ రూరల్, జూలై 26, (మనం న్యూస్): గ్రామ పంచాయితీ కార్మికులు గత 21 రోజులుగా నిర్వహిస్తోన్న సమ్మె వల్ల పారిశుధ్య పనులు లోపించి, పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజారోగ్యంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణ మే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కొనసాగుతోన్న పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సిపిఎం హుజురాబాద్ జోన్ కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డితో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడుతూ వీఆర్ఎలను రెగ్యులరైజ్ చేసినట్లుగానే గ్రామ పంచాయతీ సిబ్బంది నందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సఫాయి అన్నా, సలామ్ అన్నా.. అనగానే గ్రామపంచాయతీ సిబ్బంది కడుపులు నిండ వని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే దిశగా చర్యలు చేప ట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హుజురాబాద్ జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్, కదిరే రమేష్, పిట్టల తిరుపతి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్క ర్స్ యూనియన్ జిల్లా నాయకులు బి రమాపతి రావు, మండల నాయ కులు మహిపాల్, అరవింద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలకు అవసరమైన స్థలాలను

# రెండు రోజులలో గుర్తించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 26, మనం న్యూస్: ; గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలకు అవసరమైన స్థలాలను రెండు రోజులలో గుర్తించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నుండి గ్రామపంచాయతీ భవనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, హరితహారం, మన ఊరు మన బడి, ఆయిల్ ఫామ్, ఉద్యానవన పంటలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సేకరించని గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కొరకు స్థల సేకరణ పనులను రెండు రోజులలో పూర్తిచేయాలని లేకుంటే మంజూరైన జిపి లను రద్దు చేసి వేరే గ్రామ పంచాయతీకి కేటాయించడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పా టు చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిందని, ఇప్పటివరకు కొన్ని గ్రామపంచాయతీలలో స్థల సేకరణ జరగలేనందున, వెంటనే స్థల సేకరణతో పాటు పనులను వేగవంతం చేసి వారం రోజులలో పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పూర్తయిన క్రీడ ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. గ్రామపంచాయతీ లలో ప్రభుత్వం నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేస్తేనే గ్రామ కార్యదర్శుల సర్వీస్ రెగ్యులరైజేషన్ కొరకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని అన్నారు. 9వ విడత హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున అధికారులందరూ అవెన్యూ ప్లాంటేషన్‌పై దృష్టి సారించాలని సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్ లేని రోడ్డు కనిపించ రాదన్నారు. జాతీయ రహదారుల వెంట మల్టీ లేయర్ లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణ కొరకు వెంటనే సంరక్షకుణ్ణి ఏర్పాటు చేసి, ప్రతి మొక్కను సంరక్షించాలని సూచిం చారు. వారం రోజుల తర్వాత క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు అవెన్యూ ప్లాంటేషన్ ను పూర్తి చేయాలని సూచించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, మినీ పల్లె ప్రకృతి వనాలలో విస్తారంగా మొక్కలు నాటాలని సూచించారు. నాణ్యమైన పెద్ద సైజు మొక్కలను మాత్రమే అవెన్యూ ప్లాంటేషన్‌కు వినియోగించాలని, నాటిన ప్రతి మొక్క క్వాలిటీగా ఉండాలని, వచ్చే పది సంవత్సరాలైనా దానిని తొలగించే అవకాశం లేకుండా ప్లానింగ్ గా మొక్కలను పెట్టాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ తోటల పెంపకంలో భాగంగా మూడు వేల ఎకరాల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు 691 ఎకరాలను గుర్తించడం జరిగిందని, గుర్తించిన రైతుల నుండి మొక్కకు 20 రూపాయల చొప్పున డీడీలను సోమవారం వరకు సేకరించాలని అన్నారు. మిగతా లక్ష్యాలను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. 1571 ఎకరాలలో ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవన పంటల సాగుకు లక్ష్యం నిర్దేశించగా 1122 ఎకరాలను గుర్తించడం జరిగిందని మిగితా లక్ష్యాన్ని సోమవారం వరకు పూర్తి చేసి ప్లాంటేషన్ కొరకు చర్యలు చేపట్టాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టి న పనులను ఎంపీడీవోలు ఏఈలు వేగవంతం చేసి పూర్తి చేయాల న్నారు. ఇప్పటికే పూర్తయిన పనులకు పెయింటింగ్ కోసం రెండు రోజు లలో ఎస్టిమేషన్లు జనరేట్ చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని సంక్షే మ శాఖల వసతి గృహాలలో అవసరం మేరకు మరుగుదొడ్లు, త్రాగు నీరుతో పాటు చిన్న చిన్న మరమ్మతులైన పనులను చేపట్టి పంచా యతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు వారం రోజులలో పూర్తి చేయాలని సూచించారు. రేపటి వరకు చేపట్టాల్సిన పనులపై నివేదికలు అందించాలన్నారు. అంతకుముందు జిల్లాలో వారం రోజుల నుండి నిరంతరంగా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈరోజు రాత్రి, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వర్షపు నీరు నిలవకుండా మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల ప్రబలకుండా చర్యలు చేపట్టా లని సూచిం చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత గంగ్వా ర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కృష్ణన్, డిపిఓ తరుణ్ కుమార్, డిప్యూటీ సీఈఓ సుభాషిని, పంచా యతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి





- జర్నలిస్టులకు ఇంటి స్థలాలను పంపిణీ చేయాలి
- జర్నలిస్టుల హెల్త్ కార్డు అమలు చేయాలి
- సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డు ద్వారా సమస్యలను ఏకరవు పెట్టిన జర్నలిస్టులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 26, మనం న్యూస్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన పోస్ట్ కార్డు ఆందోళన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధ వారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ సూచనల మేరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు రాసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన జర్న లిస్టులను తెలంగాణ ప్రభుత్వం విస్మరించడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అన్ని వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ జర్నలిస్టుల విషయంలో మాత్రం పట్టీ పట్టనట్టు వివరిస్తుందన్నారు. సిఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని పలుమార్లు ప్రశంసించినప్పటికీ సంక్షేమ విషయంలో మాత్రం విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చేశారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఇల్లు, ఇంటి స్థలాల సమస్యను వెంటనే పరిష్కరింప చేయాలని కోరారు. అదేవిధంగా జర్న లిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఏర్పాటుచేసిన జేహెచ్ఎస్ ను పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కే రాఘవేందర్, జిల్లా సహాయ కార్యదర్శి డి మహేందర్, నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ జాకా వెంకటేష్, కోశాధికారి పి.అశోక్, నాయకులు పీ.చుక్కయ్య, కే.నాగరాజ్, ఎం. గైబుల్, ప్రవీణ్ చారి, బాలయ్య, కృష్ణ, మహేందర్, రాజు, ప్రశాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, కుమార్, ప్రమోద్, పాండు యాదవ్, రవీందర్, సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ ఎస్ఐ-2గా హెచ్.రాణి



వికారాబాద్, జూలై 26, మనం న్యూస్:ధారూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ 2గా హెచ్ రాణి, బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు, అనంతరం వికారాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ,ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ కార్యక్రమంలో ధారూర్ ఎస్సు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన జర్నలిస్టులు

- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



కొడంగల్, జూలై 26, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టియుడబ్ల్యూజె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కోడంగల్ నియోజకవర్గంలోని జర్నలిస్ట్ లు పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఈసందర్భంగా నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్, దౌల్తాబాద్, కోడంగల్ మండలాల్లో జర్నలిస్ట్‌లు పోస్ట్ కార్డులపై లిఖితపూర్వకంగా రాసి, ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్ట్ చేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ ఎన్నోసార్లు గుర్తు చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. కరోన విపత్కర పరిస్థితుల్లో కూడా జర్నలిస్టులు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తమ పాత్ర పోషించామన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో జర్నలిస్టులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పృథ్వీరాజ్, బొంకూరు నరేష్, ఆబిద్, నరేష్,రమేష్, పకిరప్ప, శ్రీకాంత్, అనంత ప్రసాద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## తాండూరులో జర్నలిస్టుల పోస్టు కార్డు ఉద్యమం

తాండూరు, జూలై 26, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) అనుబంధ సంస్థ రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం తాండూరు నియోజకవర్గ జర్నలిస్టులు పోస్ట్ కార్డ్ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేణుగోపాల్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస చారి, నియోజకవర్గ అధ్యక్షులు పెరమళ్ళ వెంకట్ రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో తాండూరు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లోని యూనియన్ సభ్యులు అందరూ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో సీఎం కేసీఆర్‌కు జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పోస్ట్ కార్డ్‌లో నేరుగా సీఎం కేసీఆర్ కు ఉత్తరం రాసి పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు వచ్చిన తెలంగాణలో సరైన ఫలితం లభించలేదని అన్నారు. అనారోగ్య కారణం గా మరణిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఆదుకోవాలని అదేవిధంగా జర్నలిస్టు హెల్త్ కార్డులను అన్ని వైద్య చికిత్స కోసం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు అంద రికీ ఇండ్ల స్థలాలను ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అనేక సార్లు తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్ట్ పాత్ర గురించి కొనియా అడిగిన సీఎం కేసీఆర్ ఇప్పుడు జర్నలిస్టులను మర్చిపోయారని వెంటనే జర్న లిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో జర్నలిస్టులు రామచందర్ ( సూర్య పత్రిక), వెంకటేష్ వాసు (స్వతంత్ర జర్నలిస్ట్) బీమ్ సేన్ రావు (సాక్షి దినపత్రిక), నరేందర్ (దూరదర్శన్), వెంకట్రాంరెడ్డి (ఆంధ్రజ్యోతి), శివకుమార్ (ఈనాడు), రామ్ రెడ్డి (ఆంధ్రజ్యోతి), వెంకటేష్( మన తెలంగాణ) ,సంగమేష్ (సాక్షి), దీపక్ ఠాకూర్ ప్రైమ్ నైన్, న్యూస్, గోపాల్ ఎన్టీవీ, వంశీ టీ6, శ్రీనివాస్ టి6,నిరంజన్ తదితరులు జర్న లిస్టులు ఉన్నారు క్రింద వీడియోలు ఉన్నాయి.



## భారీ వర్షాలకు సిద్దయ్య కుంటకి గండి

- రాకపోకలకు అంతరాయం కలగకుండా సద్దాం హుస్సేన్ సేవలు

భీమారం/వేలేరు, జులై 26, మనం న్యూస్ : గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బుధవారం వేలేరులోని సిద్దయ్య కుంటకు గండి పడి రాకపోకలకు అంతరాయం కలిగి రోడ్డు తెగిపోయి అటుగా వచ్చే బంగ్లాపల్లి, గోల కష్టంపల్లి, పోచమ్మ కాలనీ, ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్, కస్తూర్బా హాస్టల్ కు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్న సమాచారం అందుకున్న వేలేరు సర్పంచ్, ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ వెంటనే స్పందించి సిద్దయ్య కుంటను సందర్శించారు. ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగాకుండా సహాయక చర్యలు చేపట్టి సిద్దయ్య కుంటకు అడ్డుగా ఉన్న తూములో పేరుకుపోయిన మట్టిని, వ్యర్ధాలను చెట్ల పొదలను తొలగించారు. వర్షంలో సైతం సమాచారం అందుకొని సహాయక చర్యలు చేపట్టిన వేలేరు సర్పంచ్ ను, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ పలువురు అభినందించారు. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతేనే ఇండ్ల నుంచి బయటికి రావాలని వేలేరు ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ అన్నారు.

## శ్రీ ప్రసన్న ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపనకు రూ.51వేల విరాళం

- అందజేసిన తాండూర్ ఏఎంసి చైర్మన్ విట్టల్ నాయక్

తాండూరు, జూలై 26 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు సమీపంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయ విగ్రహ ప్రతిష్టాపనకు తాండూరు ఏఎంసీ చైర్మన్ విట్టల్ నాయక్ రూ. 51వేల విరాలని అందజేశారు. వచ్చేనెల ఆగస్టు 10, 11, 12న చేపట్టి శ్రీ ఆంజనేయ విగ్రహం, ధ్వజస్తంభం నవగ్రహల ప్రతిష్టాపనకు తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ బుధవారం తనవంతు గా రూపాయలు 51 వేల విరాళాన్ని వార్డు కౌన్సిలర్ వెంకన్న గౌడ్ ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు టి సాయప్ప అధ్యక్షులు మునీందర్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయం విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతుగా విరాళాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గం లోని దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నర్సింలు ముదిరాజ్ ఎస్ వెంకట్ రెడ్డి సంజీవరావు శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేటటౌన్ జూలై 26 మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వేణుధర్‌గౌడ్, మరి కొంతమంది నాయకులను విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మం త్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బిఆర్ఎస్ కండువను కప్పి సాధనంగా ఆహ్వా నం పలికి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరినవారిలో రెగ్గలం నాగభూషణం చారి, రవి, రమేష్, ధశరథ, వెం కన్న, ఎల్లయ్య, శరత్‌లతో పాటు సూమారు 100 మంది పార్టీ తీర్థం పు చ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, కటికం శ్రీను, నాగిరెడ్డి, సత్యానారాయణరెడ్డి, బ్రహ్మంగౌడ్, వెంకటనారా యణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## విస్తారంగా వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి, జూలై26, (మనం న్యూస్): గత కొద్ది రోజుల నుండి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో వాగులు, వంకలు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయరాదని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ప్రజలకు సూచించారు. మరియు అదే విధంగా పాడుపడిన మిద్దేలు పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలలో మరియు చెట్ల క్రింద, వాగుల వద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వాచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏమైనా ఇబ్బందులు కలుగుతే వెంటనే 100కు డయల్ చేసి పోలీస్‌లకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు, పొలాల్లోకివెళ్లి వర్షం కురు స్తున్న సమయం లో విద్యుత్ మోటర్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయ వదని చెట్ల క్రింద ఉం డవద్దని తెలిపారు. వెలుగు ఎల్లి రుద్ర మ్మ చెరువు అలుగు పో స్తున్నందున దాని క్రింద ఉన్న గ్రామాలు వెలుగు పల్లి, కేశవపురం, అన్నారం, సంగెం గ్రా మాల ప్రజ లు రైతులు వాగులు దాటే ప్రయత్నం చేయ వద్దన్నారు.



# రిజర్వేషన్స్ డే వేడుకలు



జాజిరెడ్డిగూడెం, జూలై26, (మనం న్యూస్): బహుజన సమాజ్‌పార్టీ జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఈసీ మెంబర్ దాసరి శ్రీను మాట్లాడుతూ ఛత్రపతి సాహు మహారాజు గారి కొల్లపూర్ సంస్థనంలో అనగారిని వరాలకు ఎవరి జనాభా దమాశా ప్రకారం వారికి అంత వాటి ఇచ్చిన రిజర్వేషన్ల పితమహాడు మొట్టమొదటి ఛత్రపతి సాహు మహారాజు అనగారిన వర్గాలకు ఉచిత ప్రాధమిక విద్య అందించారు. మహాత్మా జ్యోతిరావుపూలే మరియు సావిత్రిబాయి పూలే ఆశయలతో స్త్రీల విద్యను ప్రోత్సహించారు. ప్రత్యేకమైన హాస్టల్ వసతులు కల్పించడం కోసం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు మల్లెపాక వెంకటేష్, ఉపాధ్యక్షులు కమటం శోభ, ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు, మహిళ కన్వీనర్ మనిషా, ఈదుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టీపీ పార్టీ గ్రామ కమిటీల నియామకం

హుజూర్‌నగర్, జూలై26, మనంన్యూస్: వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైస్ షర్మిల ఆదేశాల మేరకు వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు(జేవీఆర్) మఠంపల్లి మండల అధ్యక్షుడిగా మైలబోయిన కొండలు, మండల పార్టీ అధ్యక్షులు మర్రి రవీందర్‌రెడ్డి సూచనల మేరకు హుజూర్‌నగర్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామశాఖ అధ్యక్షుడిగా బైరి సందీప్, ప్రధాన కార్యదర్శిగా ఎలకరాజు అనిల్, గోపాలపురం గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎరబోలు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా సిద్దల గోపి, అమరవరం గ్రామశాఖ అధ్యక్షుడిగా సింగతాల సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొట్టేపంగు అంబేద్కర్, వేపలసింగారం గ్రామశాఖ అధ్య క్షుడిగా మాలవత్ జాన్‌నాయక్, ప్రధాన కార్య దర్శిగా కారింగుల సైదులు, బూరుగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సోమగాని మట్టపల్లి, ప్రధాన కార్యదర్శిగా చింతా వెంకటేష్‌లను నియ మించడం జరిగింది.



## బండి సంజయ్‌కు మంత్రి పదవి ఇచ్చి పార్టీకి జోష్ తేవాలి



- బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రాజేందర్

జమ్మికుంట, జులై 26, (మనం న్యూస్) : కరీంనగర్ ఎంపి, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌కు కేంద్రమంత్రి పద వి ఇచ్చి రాష్ట్రంలో బిజెపికి జో ష్ తీసుకురావాలని బి జెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కా ర్యదర్శి ఆకుల రాజేందర్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్‌ను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో వాడుకుంటేనే పార్టీకి బలంగా ఉంటుందని, ఈ నేపధ్యంలో కేంద్ర నాయకత్వం మంత్రి బాధ్యతలు అప్పగించాలన్నారు. తెలంగాణ పల్లెల్లో నరేంద్ర మోడీ నాయకత్వం బల పరు స్తూ, కమలం గుర్తును పరిచయం చేసిన వ్యక్తి బండి సంజయ్ కు మార్ అన్నారు. అలాంటి వ్యక్తిని అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పిం చడం బాధక రమని, ఎన్నికల సమయంలో బిజెపి ముందుకెళ్లాలంటే అన్ని విధా లా బలంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిం చా లంటే బండి సంజయ్‌కి కీలక పదవి అప్పగించాలని మేధావి వర్గంతో పాటు పార్టీ శ్రేణులు భావిస్తున్నాయని తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏఎస్పీ పంకజ్

- అవసరమైతే 100 కి కాల్ చేయాలని సూచన

భద్రాచలం, జూలై 26, (మనం న్యూస్): గోదావరి బేసిన్ ఎగువ పరీవాహక ప్రాంతాలలో, భద్రాచలం డివిజన్ పరిసర ప్రాంతాలలో వర్షాల కారణంగా, గోదావరి నదికి వరద వచ్చే అవకాశం ఉన్నందున, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఏఎస్పి పంకజ్ తెలిపారు. ఒక వేళ గోదావరికి వరద పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజలు పోలీసు సిబ్బంది కి సహకరించి దగ్గరలోని పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కోరారు. గోదావరికి వరద క్రమేపీ పెరుగుచున్నందున, ప్రజలు సందర్శనార్ధం కరకట్ట వైపు వెళ్ళటం ప్రమాదకరమని, భద్రాచలం లో కరకట్ట, రెడ్డి సత్రం వైపు ప్రజలు వెళ్లవద్దని సూచించారు. రాబోయే 24 గంటలలో భద్రాచలం డివిజన్ పరిసర ప్రాంతాలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, జాలరులు, చేపల వేట చేసే వారు గోదావరిలో, నిండుగా ప్రవహిసు న్న వాగులలో, కుంటలు, చెరు వులలోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. లో లెవల్ చప్టా ల వ ద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉం టే దాటుటకు ప్రయత్నం చేయవద్దని కోరారు. ఏదైనా సహా యం కావాలంటే డయల్- 100 కు ఫోన్ చేయగలరని, పోలీసు శాఖ ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.



## అవసరమైతేనే ప్రజలు బయటకు రావాలి



- ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలం, జూలై 26, (మనం న్యూస్) : భారీ వర్షాలు, పెరుగు తున్న గోదావరి వరదలు కారణంగా భద్రాచల నియోజకవర్గ ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య కోరారు. నియో జకవర్గం వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు, గోదావరి నీటి ప్రవాహం పెరుగుతున్నందున భద్రాచల నియోజకవర్గం ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసరమైతే తప్ప బ యటకి రాకూడదని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, రెవె న్యూ పంచాయతీరాజ్ ,పోలీసు ,ఇరిగేషన్, వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వీరయ్య విజ్ఞప్తి చేశారు.

## ట్రిబ్యునల్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిశీలన



సూర్యాపేట, జూలై 26, మనం ప్రతినిధి: తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007 అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు వచ్చిన పిర్యాధులను బుధవారం కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి బుధ, శనివారాల్లో అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో వచ్చిన పిర్యాధులను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. పిర్యాధులను పరిశీలించి విచారణ చేపట్టి ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. విచారణలో పిర్యాధుదారులు, ప్రతివాదులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

సూర్యాపేట టౌన్ జూలై 26, మనం న్యూస్: రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కొరకు ప్రభుత్వ, స్థానిక సంస్థల యజ మాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆగస్టు నెల 3 వరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యలయంలో ధరఖా స్తులను అందించాలని డిఈఓ ఆశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేడ్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనీస బోధనానుభవం 15 సంవత్సరాలు, ఉపాధ్యాయులకు 10 సంవత్సరాల కలిగి ఉండాలన్నారు. ఎలాంటి క్రమశిక్షణ చర్యలు, కోర్టు కేసులు వంటివి ధరఖాస్తుతో జతపరచాలని పేర్కొన్నారు.

## నాణ్యత లేకుండా సిసి రోడ్లు



తిరుమలగిరి జూలై 26, మనం న్యూస్: పట్టణంలోని 10, 11 వార్డులలో వేసిన సిసి రోడ్లు నాణ్యతలేకుండా పోయాయని, గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ దండు శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ. నాణ్యమైన రోడ్లను నిర్మించడంలో కాంట్రాక్టర్‌లు క్వాలిటీని గాలికి వదిలేసి నామమాత్రపు పనులను చేపట్టారని విమర్శించారు. ఇసుక ఎక్కువగా పోసి, సిమెంట్ తక్కువగా కలిపారని దీంతో రోడ్డు త్వరగా గుంతల మయమైపోయిందని, వెంటనే సంబంధిత గుత్తేదారుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



తిరుమలగిరి జూలై 26, మనం న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యశోద మలక్‌పేట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కోటాచలం సందర్శించారు. ఈ సందర్భంగా కోటాచలం మాట్లాడుతూ... మారుమూల ప్రాంతంలో ప్రయివేటు సంస్థ ప్రజలకు ఉచిత సేవలు ఈ శిబిరంలో గుండె సంబంధిత సమస్యలు, గర్భిణి స్త్రీలకు పరీక్షలు, ఎముకల వైద్యం, జనరల్ పిజిషియన్ ద్వారా సుగర్, బిపి పరీక్షలు, సిజి, డి ఎకో పరీక్షలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి ఉచిత సేవలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలోడా. మల్లెల వందన, షోయాబ్, ప్రత్యూష, రత్నమాల, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్వైజర్ రామచంద్రు, స్వరూప కూమారి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట టౌన్ జూలై 26, మనం న్యూస్: గత కొద్ది రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేట జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, కాల్వలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ఇ లాంటి సమయంలో ఎవరు కూడా వాటిని దాటే ప్రయత్నం చేయ కూడాదని సూచించారు. అదేవిధంగా పాత శిథిలావస్థలో ఉన్న ఇం డ్లు, భవనాల వద్దకు వెళ్లకూడదని, అత్యవసరమైతేతప్ప ఇంట్లోనుండి బయటకు రాకూడదని పేర్కొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల బిక్షాటన



పెన్‌పహాడ్ జూలై 26, మనం న్యూస్: గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కేంద్రంలో చేపట్టిన నిరవదిక సమ్మె బుధవారానికి 21వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా బిక్షాటన కార్మికులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్మికుల సంఘం అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ. పంచాయితీ కార్మికులు ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంలో చలనంలేదని తమ డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, లేదంటే సమ్మెను మరింత ఉదృతం చేసామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రణపంగ వెంకన్న, నర్సయ్య, విజయ్‌కూమార్, పాండురంగయ్య, వెంకన్న, నాగయ్య, గోపాల్, లక్ష్మయ్య, ఎల్లమ్మ, రజిత, రమణ, ఉపేందర్, బాలాజి, బాబు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పెన్ పహాడ్ జూలై 26, మనం న్యూస్: పెన్‌పహాడ్ మండల ప్రజ లంతా ఇటివల కురుస్తున్న వర్షాల కారణంగా దొమలు, ఈగలు వ్యా ప్తి చెందుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాలకవ ర్గం జాగ్రత్తలు పాటిస్తు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడి ఓ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయిల్ బా ల్స్ వాడే విధానాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం దోసపహ డ్ గ్రామంలో దశాబ్ధి ఉత్సవాల అనంతరం తెలంగాణ రాష్ట్రం ప్రతి ష్టాత్మకంగా నిర్మిస్తున్న సంపత్‌వనాలను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఎఈ గోపి, ఎంపిఓ నరేష్, ఎపిఓ రవి, ఎఈ పాండు నా యక్, సిబ్బంది ఏక స్వామి, వెంకటేశ్, గ్రామ కార్యదర్శులు తదిత రులు పాల్గొన్నారు.

## పెద్ద నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



తిరుమలగిరి జూలై 26, మనం న్యూస్: మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలో ఇటివల మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని పెద్ద నర్సయ్య కుటుంబాన్ని బుధవారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్, వీరశేఖర్, హపీజ్, ప్రేమ్‌ప్రసాద్, ఎంపిటిసి జమ్మిలాల్, కౌన్సిలర్ భాస్కర్, దాచేపల్లి శ్రీను, అంజయ్య, వెంకన్న, సోమయ్య, సురేష్, ప్రభాకర్, రామోజీ, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, రెయిన్‌కోట్స్ పంపిణీ



హుజూర్‌నగర్, జూలై 26, మనంన్యూస్: పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం కార్యాలయ అవరణలో పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు మరియు రెయిన్‌కోర్ట్స్‌ను మున్సిపల్ ఛైర్మన్ గెల్లి అర్చనరవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్‌పాషా, సీనియర్ అసిస్టెంట్ శ్రీ రంగారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాకారుల ప్రదర్శన

జాజిరెడ్డిగూడెం, జూలై 26 ,(మనం న్యూస్): ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో రామన్నగూడెంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, ఉపా ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక పాల్గొన్నారు.

## సబ్బితం వాటర్‌ఫాల్స్‌లో పడి యువకుడి మృతి



పెద్దపల్లి,జూలై 26 (మనం న్యూస్) : ప్రమాదశాత్తు వాటర్ ఫాల్స్‌లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా సబితం వాటర్ ఫాల్స్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. కరీంనగర్ లోని కిసాన్‌నగర్‌కు చెందిన మానుపాటి వెంకటేష్ తన స్నేహితులతో కలిసి వాటర్ ఫాల్స్ సందర్శనకు వచ్చి ప్రమాదశాత్తు వాటర్ ఫాల్స్ పడి మృతి చెందాడు. వాటర్ ఫాల్స్ వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉందని ఎవరు సందర్శనకు రావద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసులు ఎన్ని మార్లు విన్నవించిన ప్రజలు పట్టించుకోక ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు హెచ్చరిం చారు.మృత దేహాన్ని వెలికి తీసేందుకు పోలీసులు స్థానికుల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాకర్స్‌పై వానరుల దాడి...

- వాకింగ్ చేయాలంటే జంకుతున్న వాకర్స్...
- పార్కింగ్ చేసిన వాహనాలను , ధ్వంసం చేస్తున్న వైనం...



గోదావరిఖని, జులై 26 (మనం న్యూస్) : గోదావరిఖనిలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం మార్నింగ్ వరకు వెళ్లిన కొంతమంది వాకర్స్ పైన వానరాలు (కోతులు) దాడి చేశాయి.ఇప్పటికీ చాలాసార్లు స్టేడియం పరిసర ప్రాంతాల్లో వానరాలు తిరుగుతూ పరిసర ప్రాంతాల్లోని ప్రజలతోపాటు గ్రౌండుకు వచ్చిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నాయి.ఉదయం వాకింగ్ కోసం వచ్చిన వాకర్స్ వాహనాలు పార్కింగ్ చేసి గ్రౌండ్ లోకి వెళ్లడంతో పరిసర ప్రాంతాల్లో తచ్చాడుతున్న వానరాలు వాహనాలపై మూకు మ్మడిగా దాడులు చేస్తూ ట్యాంక్ కవర్స్,సీట్లను చింపేస్తూ,ధ్వంసం చేస్తున్నాయి.ఆరోగ్యం కోసం వచ్చే వాకర్స్ కోతులతో చాలా ఇబ్బందు లకు గురవుతున్నారు.సింగరేణి యాజమాన్యం, మున్సిపల్ కార్పొరే షన్ అధికారులు కోతుల బెడద నుండి విముక్తి కల్పించాలని వాకర్స్ కోరుతున్నారు.

## ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికులపై లేదా...

- మృతి చెందిన కార్మికునికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి
- డిసిసి అధ్యక్షులు మక్కాన్ సింగ్



గోదావరిఖని, జులై 26 (మనం న్యూస్) సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ పనిచేసే కార్మికులపై లేదని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం ఏఎల్ పి గనిలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన సారయ్య మృతదేహాన్ని మక్కాన్సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆడ్రియాలా లాంగ్ వాల్ గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు సారయ్య (40) కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారంతో పాటు కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని రాజ్ ఠాకూర్ డిమాండ్ చేశారు.కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా వైఫల్యమైందని అన్నారు. లాంగ్ వాల్ మిషన్ కు ఉన్న ఓస్ పైపు ఊడి బలంగా తగలడంతో సారయ్య మృతి చెందారని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఏఎల్పి గని పైకి అంబులెన్స్ కూడా చేరుకునే విధంగా తగు సౌకర్యాలను సింగరేణి యాజమాన్యం కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గని పైకి వెళ్లేందుకు తగు రహదారి సౌకర్యాలు లేక, సమయానికి అంబు లెన్స్ చేరుకోక కార్మికుడు మృతి చెందడం జరిగిందన్నారు. వందల కోట్ల రూపాయల నిధులు సింగరేణికి సంబంధం లేని నియోజకవర్గాల లో సింగరేణి యాజమాన్యం ఖర్చు చేస్తున్నదని, సిఎస్ఆర్ నిధులపై సమగ్ర మైన చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ఏ ఎల్ పి గనిలో జరిగిన ప్రమాదంపై తగు విచారణ జరిపించాలని సింగరేణి చైర్మన్‌ని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, మరణించిన కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారంతో పాటు కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన మనోజ్‌గౌడ్



సుల్తానాబాద్, జూలై 26 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ ఇటుక బట్టీల వద్ద బుధవారం లారీ, బైక్ ఢీ కొనడంతో రేగడి మద్దికుంటకు చెంది న కుర్రాము,న ర్సాపూర్‌కి చెందిన వ్యాన్ డ్రైవర్ యాదగిరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని బిఆర్ఎస్ నాయకులు తాళ్ళపల్లి మనోజ్‌గౌడ్ తక్షణం అంబులెన్స్ పిలిపించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికు తరలించారు.

# ఎస్సీ, ఎస్టీలతో సమానంగా బిసి పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వసతులు

- 28న బిసి మంత్రులు, బిసి సంఘాల నేతల సమక్షంలో జీవో విడుదల, లోగో ఆవిష్కరణ
- బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, జులై 26 (మనం న్యూస్): ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించనున్నట్లు బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో బిసి విద్యా సంబంధిత అంశాలైన జాతీయ సంస్థల్లో బిసి రియంబర్స్‌మెంట్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు సకల వసతులు వంటి నూతన కార్యక్రమాలకు సంబంధించిన జీవో, నూతన లోగో విడుదలను ఈ నెల 28వ తేదీన బిసి మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్ తో పాటు బిసి సంఘం నేతలు ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతల సమక్షంలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యనే అన్నింటికి మూలమని, సామాజిక సమానత్వం విద్యతోనే సాధ్యమనే గొప్ప నిర్ణయంతో ముఖ్యమంత్రి బిసిలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. నిన్ననే తెలంగాణ బిసి బిడ్డలకు జాతీయ స్థాయిలోని నేషనల్ ఇన్స్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ లోని ప్రతిష్ఠాత్మక ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ తదితర 200కు పైగా విద్యాసంస్థల్లో ఫీజు రియంబర్స్‌మెంట్ అందజేసే పథకాన్ని ప్రకటించుకున్నామన్నారు. వెనుకబడిన వర్గాల పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు తీపికబురు కేసీఆర్ సర్కార్ అందిస్తుందన్నారు, ప్రీమెట్రిక్ హాస్టల్ విద్యార్థుల మాదిరే రాష్ట్రంలోని బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు సైతం సంపూర్ణ వసతులు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 302 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలోని 34వేలకు పైగా బిసి విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి భోజన వసతితో పాటు పూర్తి స్థాయిలో కాస్మోటిక్ ఛార్జీలు, ఉలన్ బ్లాంకెట్స్, బెడ్ షీట్స్, కార్పెట్స్, నోట్ బుక్స్ తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లు ఆయన వివరించారు. గతంలో భోజన వసతి మాత్రమే అందజేసేవాళ్లమని, నేటి నిర్ణయంతో విద్యార్థులు మరింత ఉత్సాహంతో విద్యను అభ్యసించి రాష్ట్రం పేరును నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేసారు.

## ప్రణాళికాబద్ధంగా ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తిచేయాలి

- ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ 2 వారాల్లో పూర్తిచేయాలి
- ప్రతి ఎకరానికి ఆయిల్ ఫామ్ మొక్కలకు,డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి రైతులకు వివరించాలి
- అంతర్ పంటల సాగుపై అవగాహన కల్పించాలి
- ప్రతి రైతు వేదిక వద్ద 10రోజులలో మౌళిక వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి,జూలై 26(మనం ప్రతినిధి) : జిల్లాలో ఆయిల్ ఫామ్ లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో క్లస్టర్,డివిజన్ వారీగా సాగుచేస్తున్న ఆయిల్ ఫామ్ పంటల సాగు,రైతు వేదికల వినియోగంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నదని,ఆయిల్ ఫామ్ సాగు ఎంతో లాభదాయకం అని,రైతులు ప్రత్యామ్నాయ పంట క్రింద ఆయిల్ ఫామ్ సాగు చేయాలని అన్నారు. 1991 సంవత్సరంలో భారతదేశం 30 శాతం తినే నూనె దిగుబడి చేసుకుంటే, నేడ మన దేశం 97 శాతం తినే నూనె దిగుబడి చేసుకుం టున్నామని, ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు,దేశానికి ఆర్థికంగా దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయిల్ ఫామ్ సాగుపై విస్తృత సమావేశం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే రివ్యూ సమావేశం నాటటికి ప్రతి క్లస్టర్లో 10 ఎకరాలకు పైగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తిచేయాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ క్లస్టర్ పరిధిలో ఉన్న 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న పెద్ద రైతులను,ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకొని ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే విస్తృతే ప్రయోజనాలను వివరిస్తూ ప్రణాళిక బద్ధంగా లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులకు ఆయిల్ ఫామ్ సాగు వల్ల మొదటి మూడు సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని,మూడవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి ఎకరం ఆయిల్ ఫామ్ సాగులో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం అందించే సబ్సిడి, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ ఫామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి అందించే 4 వేల 200 రూపా యల ప్రోత్సాహకం గురించి రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు,ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి తప్పనిసరిగా నిర్దేశించిన లక్ష్యాల ను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 15 రోజులకు వారి క్లస్టర్ పరిధిలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ ఫామ్ సాగు నల్ల వచ్చే ఆదాయం గురించి రైతులతో మాట్లాడి ఎంత దిగుబడి వస్తుంది. ఎంత లాభం వస్తుంది. విపులంగా చర్చించి ప్లాంటేషన్ చేసే విధంగా చూడాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు నూతన విధానాలతో రైతులకు అవగా హన కల్పించాలని, గతంలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతుల పొలాల వీడియోలు, వాళ్ళు ప్రస్తుతం సంపాదిస్తున్న ఆదాయ వివరాల వీడియో లను రైతులకు చూపించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 54 రైతు వేదికలలో త్రాగునీటి సౌకర్యం,టాయిలెట్లు మొదలగు మౌళిక వసతులు లోటు ఎక్కడైనా ఉంటే పనులు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. వ్యవసాయ అంశాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన పరిజ్ఞానం అందించే విజ్ఞాన కేంద్రాలుగా రైతు వేదికలు పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.రైతు వేదిక పరిధిలోని క్లస్టర్ పరిధిలో ఆధునిక పద్ధతులను వినియోగిస్తూ మంచి లాభాలు ఆర్జించిన రైతుల వివరాలు ఫోటోలతో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉన్న,ఉండే సమయాన్ని వివరిస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రతిరోజు కొంత సమయం అందుబాటులో ఉండి రైతులతో చర్చించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శుక్రవారం రైతు వేదికలో తప్పనిసరిగా రైతులతో ఆధునిక సాగు పద్ధతులు,వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశాలకు మండల వ్యవసాయ అధికారులు మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయశాఖ ఏడీలు హాజరు కావాలని అన్నారు.రైతు వేదికలలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నివారించాలని, బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేసి కలర్ చాకులతో వివరాలు ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్ మోహన్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి ఆదిరెడ్డి, పెద్దపల్లి హార్టికల్చర్ అధికారి ఏ.జ్యోతి, రామగుండం,మంథని హార్టికల్చర్ అధికారి జె.శ్రీకాంత్, వ్యవసాయశాఖ ఏడిఏలు, మండల వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘర్షణలు అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలి
- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జోజి రెడ్డి




కరీంనగర్, జులై 26 (మనం న్యూస్): మణిపూర్ రాష్ట్రంలో మైతిలు, కుకిలు, నాగాల జాతుల మధ్య ఘర్షణలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యాయని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి విమర్శించారు. కరీంనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్ లో శాంతి భద్రతలు క్షీణించాయని ప్రకటించి, మే 4వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 355 ను అమలులోకి తెచ్చిందన్నారు. ఆ రోజు నుండి రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణ అధికారం కేంద్రం చేతిలోకి వచ్చేసిందని, అప్పటి నుంచి జరిగిన ప్రతి హింసకాండకూ, ప్రతి నేరానికీ ప్రత్యక్ష బాధ్యత కేంద్ర హోమ్ శాఖా మంత్రి, దేశ ప్రధానమంత్రి దేనన్నారు. గత 85 రోజులుగా ఘర్షణలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అదుపు చేయడంలో విఫలం చెందారని, మహిళల పై వారి భర్తల ముందే అఘాయిత్యాలు చేయడం, కుటుంబ సభ్యులను వారి ముందే చంపడం, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనిక అధికారి తన కళ్ళముందే ఘోరం జరుగుతున్నా భార్యను రక్షించుకోలేకపోయానని దుఃఖం వ్యక్తం చేయడం ప్రపంచాన్ని దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. జరుగుతోన్న ఘటనలకు బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు కె.తేజ్ దీప్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెద్దెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హరితహారం



హుజురాబాద్ రూరల్, జులై 26 (మనం న్యూస్):హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1986 – 88 బ్యాచ్ ఎంపీసీ, బైపీసి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా తహసీల్దార్ చింతల కోమల్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర, లెక్చరర్ పరమేశ్వర్, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్‌లు హాజరై మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో గత 36 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు కలిసి ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని తాము చదువుకున్న కళాశాలలో మొక్కలు నాటడం అనేది గర్వకారణమని అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డం ధర్మా రెడ్డి, కేసరి మధుకర్, గొస్కుల శ్రీనివాస్, బండ శ్రీనివాస్, గుంటి రవీందర్,సమ్మిరెడ్డి, గూడూరి జయపాల్ రెడ్డి, రమా దేవి,విజయ నిర్మల, పర్కాల జయశ్రీ, క్యాస శోభ, వింజమూరి సీత, గుజ్జుల సురేందర్ రెడ్డి, భూపతి సంపత్ కుమార్, మిల్కూరి రామచంద్రం, చోల్లేటి గంగాధర్, అంగీరస సంపత్ రావు, పుల్లూరి లక్ష్మీనారాయణ, డాక్టర్ తిరుపతయ్య, అయిత హరీష్, అరిగెల సమ్మయ్య, సుంకరి కుమార స్వామి, క్యాస అశోక్, మంచి కట్ల భాస్కర్, ఇమ్మడి బాబు, నందు పటేల్, జాకీర్ హుస్సేన్, యం డి లాల్ మహ్మద్, దేవరకొండ ఉమేష్, మోరే అంజయ్య, ఫకృద్దీన్, పంజాల తిరుపతి, రమేష్ బాబు, ఎవి.రామన్, గుర్రం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసిఆర్‌బి సిఐగా బాధ్యతలు స్వీకరించిన రమేష్



కొమురంభీం ఆసిఫాబాద్, జులై 26 (మనం న్యూస్): డిసిఆర్‌బి సిఐగా రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.సురేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ, సిఐ రమేష్‌కు అభినంద నలు తెలిపారు.

## భారీ వర్షాలతో రహదారిపై విరిగిపడ్డ చెట్లను తొలగింపు

- స్పందించిన మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



ముత్తారం,జూలై 26 మనం న్యూస్ : వారం రోజులుగా కురుస్తున్న అడవిశ్రీరాంపూర్ నుండి ఖమ్మంపల్లి వెళ్లే రహదారిపై బర్ల సంజీవ్ ఇంటి వద్ద భారీ వృక్షం విరిగిపడగా ప్రజలు కాల్వశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీత రాణి బాలాజీ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి జెసిబి సహాయంతో అడ్డుగా ఉన్న చెట్టును తొలగించి విద్యుత్ శాఖ వారిని పిలిపించి కరెంటు తీగలను,రహదారికి అడ్డుగా ఉన్న చెట్టును తొలగింపజేసిన గీతారాణి బాలాజీ సహకరించిన అడవిశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి బాలాజీకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



చిగురుమామిడి, జులై 26 ( మనం న్యూస్) : జిల్లాలో భారీ వరాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటూ సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని సతీష్ కుమార్ సూచించారు. ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్ళవద్దని విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యవసాయ, తదితర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లకూడదని సూచించారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జె.అరుణశ్రీ



పెద్దపల్లి, జూలై 26 (మనం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లా నూతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా జె.అరుణశ్రీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జె.అరుణశ్రీ పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టర్ పరిపాలన అధికారి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నాం

- పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉంది
- ప్రజలు ఆందోళన చెందవద్దు
- ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా సమర్థవంతంగా ఎదుర్కొంటాం
- మంత్రి సత్యవతి రాథోడ్





మహబూబాబాద్, జూలై 26 (మనం ప్రతినిధి): భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు పొంగిపొర్లుతున్న దృష్ట్యా అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉందని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందరాదని రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నదులు, వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నందున మంత్రి జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డిలతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి వద్ద తగ్గుముఖం పట్టాయి దన్నారు. నెల్లికుదురు మండలంలోని వావిలాల, రావిరాల రహదారుల మీదుగా ప్రవహిస్తున్న వరద కూడా తగ్గిందన్నారు.నెల్లికుదురు తొర్రుర్ మండలాల మధ్య కాచికల్ , మడుపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న ఆకేరు వాగు వరద ప్రవాహాన్ని మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేశామని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమతమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా అధికారులకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. శిథిలావస్థ ఇండ్లలో ఎవరు ఉండకూడదని, వారి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. అన్ని పీ.హెచ్.సీలలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, అన్ని రకాల మందుల నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామని, గర్భిణీలను సైతం పిహెచ్‌సిలకు తరలించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలన్నారు. చెరువులు, వాగులు, కుంటల వద్దకు మత్యకారులు, వ్యవసాయ కూలీలు వెళ్లవద్దని హితవు పలికారు. చెరువులు పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్నాయని తెలిపారు.వర్షాలతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోగా, భూగర్భ జలాలు పెరిగాయని, బోర్లలో నీటి నిల్వలు పెరిగాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖల అధికారులు వెంకటేశ్వర్లు సమ్మిరెడ్డి నారాయణ నెల్లికుదురు తాసిల్దార్ యోగేశ్వరరావు నర్సింహులపేట తహసిల్దార్ వివేక్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండలంలో పర్యటించిన మంత్రి ఎర్రబెల్లి

- అలుగు పోస్తున్న తొర్రూరు, కంటాయపాలెం, గుర్తుర చెరువులు
- అలుగును చూసి హర్షం వ్యక్తం చేసిన మంత్రి



తొర్రూరు, జూలై 26: (మనం న్యూస్): గత 2, 3 రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు మండలంలో అలుగు పోస్తున్న చెరువులను పరిశీలిస్తూ రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా అలుగు పోస్తున్న తొర్రూరు, కంటాయపాలెం, గుర్తుర చెరువులను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లి అలుగు పోస్తున్న చెరువులను చూసి తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మొన్నటి దాకా వర్షం రాక కాలం ఏమి అయి తుంది అని బాధపడినం అన్నారు. కానీ వరుణుడు కరుణించి గత 5 రోజులుగా వాన పడుతుండడంతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. మత్తడితో కింది చెరువులు నిండి, మత్తడి పడ్డ నీరు వాగులు, వంకలుగా వెళితే, ఆ చుట్టుముట్టు భూగర్భ జలాలు పెరుగుతున్నాయి అన్నారు. ఈ మత్తడి పారుతున్న చెరువులను చూస్తుంటే తన మనస్సు పులకిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



పెద్దవంగర, జులై 26, (మనం న్యూస్) : మండలంలోని అవుతాపురం గ్రామంలో ఇటీవల మరణించిన మాంకాల చంద్రయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం, చింత లక్ష్మి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం మరియు జానకిపురం గ్రామానికి చెందిన పాల్లోజు అచ్చయ్య చారి కుటుంబానికి 5000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శ్రీనివాస్ ఆర్థిక సహాయం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాసోజు సోమాచారి, మంకాల విఘ్నేశ్వర, ముదిరాజ్ యూత్ అధ్యక్షులు హనుమంతు, ఎస్సి సెల్ అధ్యక్షులు గద్దల స్వామి, సుధాకర్, గద్దె రాజు, వెంకటేష్, గోపాల్, సందీప్, వెంకన్న, ప్రభాకర్, సోమయ్య, రవి, రాజు, ఐలయ్య, శ్రీకాంత్, శివ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పైలేరియా బాధితులకు వస్తువులు పంపిణీ

మహబూబాబాద్, జూలై 26 (మనం ప్రతినిధి): ఫైలేరియా బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వం అందిస్తున్న ఐదు ఉపకరణాలను జిల్లా కలెక్టర్ శశాంక వైద్యాధికారుల ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఎంఎండిపీ కింద పంపిణీ చేస్తున్న బకెట్, మగ్గు, టవల్, సోప్, యాంటీ ఫంగల్ క్రీమ్ వంటి ఐదు వస్తువుల కిట్‌ను జిల్లా వైద్యాధికారి హరీష్ రాజు ఆధ్వర్యంలో కలెక్టర్ బాధితులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన వస్తువులను క్రమం తప్పకుండా వినియో గించుకొని ఉపశమనం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి ఉపవైద్యాధికారులు డాక్టర్ మురళీధర్ అంబరీష ఉమగౌరి హెల్త్ ఎడ్యుకేటెడ్ పురుషోత్తం ఎంపిహెచ్ఎస్ ఫైముద్దీన్ సబ్ యూనిట్ ఆఫీసర్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించి ఆర్భాటాలు ఎలా మంత్రి ?

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి



తొర్రూర్, జూలై 26 (మనం న్యూస్): గత సంవత్సరం వర్షాకాలంలో వరద ఉధృతికి కంటాయపాలెంలో మనిషి చనిపోతే కంటయపాలెం చెరువు అలుగుపై బ్రిడ్జి కట్టిస్తామని చెప్పి నేటికీ సంవత్సరం అవుతున్న అతి గతి లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాటి నుండి ఈరోజు వరకు కూడా దాని ఉసేత్తని దయాకర్‌రావు ఎన్నికలు వస్తున్నాయని ఈరోజు చెరువు వద్ద ఆర్భాటం చూస్తుంటే సిగ్గేస్తుందన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో చెరువుల కట్టలకు బుంగలు పడితే రిపేర్ చేయని మంత్రి నేడు చెరువులను సందర్శించడం సిగ్గు సేటు అని విమర్శించారు. గర్తురు చెరువు మత్తడికి బుంగబడితే ఇప్పటివరకు మరమత్తు చేయలేని మంత్రి మనకు అవసరమా అని అన్నారు. అంతేకాకుండా తొర్రూరు నర్సంపేట ప్రధాన రహదారిపై గుర్తుర్ దగ్గరలో ఐ లెవెల్ బ్రిడ్జి నిర్మానించాల్సి అవసరం ఉన్న ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణం చేపట్టకపోవడం వలన ఈరోజు అనేక గ్రామాలకు రాకపోకలు అంతరాయం జరుగుతోంది ఇదేనా మంత్రిగా అభివృద్ధి చేసిన పాలకుర్తి నియోజకవర్గం అని ఎద్దేవా చేశారు. రబీలో పంట నష్టం జరిగిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. వర్షం వస్తే కొన్ని తండాలకు వెళ్లే రోడ్లు బురదమయమయ్యా అని బాగు చేయడంలో సోయి లేదన్నారు. వర్షాలు వచ్చినప్పుడు మాత్రమే ప్రచార ఆర్భాటం చేయడం తప్ప అభివృద్ధి చేయడంలో శ్రద్ధ లేదన్నారు. ఎన్ని రోజులు 100 పడకల ఆసుపత్రి గుర్తుకు రాలేదని ఝాన్సీ రెడ్డి గారికి భయపడి పత్రికలో మంజూరైనట్టు ప్రచారం చేసుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఇంకా ఇలాంటి హామీలు గతంలో ఇచ్చిన ఫైర్ స్టేషన్, సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఎస్‌టిఓ ఆఫీస్ నీటి మూటలుగానే మారిపోయాయి తొర్రూర్ పట్టణంలో ఉన్న ప్రధాన చెరువు మినీ ట్యాంక్ బండ్ తీర్చిదిద్దుతా అని చెప్పిన మీరు ఈరోజు చెరువు కట్ట తెగే పరిస్థితిలో ఉన్న నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నావు చెరువుకట్ట పరిస్థితిని చూసి చుట్టూ పక్క ఉన్న ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ఆర్భాటలలో ముందంజలో ఉందన్నారు అభివృద్ధిలో వెనుకంజులో ఉందన్నారు ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఝాన్సీ రెడ్డి మీద టూరిస్ట్ వస్తూ ఉంటారు పోతూ ఉంటారని అనే ముందు నువ్వు మా ప్రాంతానికి నీకే సంబంధం ఒకసారి ఆలోచించాల్సింది ఉందన్నారు. అసలు టూరిస్టు దయాకర్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ మధు, సీనియర్ నాయకులు కంచర్ల వెంకటాచారి, కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, మేకల కుమార్, యూత్ అధ్యక్షుడు అభిరామ్ , సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడవల్లి ప్రాజెక్టు వరదని సమీక్షించిన ఎంపీపీ



అశ్వారావుపేట టౌన్, జూలై 26 (మనం న్యూస్) : రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు అశ్వరావుపేట మండలం గుమ్మడవెల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు సామర్థ్యానికి 5 మీటర్ల ఎత్తు వరకు వరద నీరు వచ్చి చేరడంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టులోని రెండు గేట్లను ఎత్తి నీటిని దిగకు విడుదల చేస్తున్నారు. ఎంఎల్ఏ ఆదేశాల మేరకు వరద నీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి దగ్గరుండీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఈ కృష్ణ, ఏ ఈ కృష్ణ, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసరమైతే తప్ప బయటకి రాకుండా ఉండాలని సూచించారు. అలాగే విద్యుత్తు స్తంభాలకు, విద్యుత్ మీటర్లకు దూరంగా ఉండాలని తడి చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దని, మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లొద్దని ఎంపీపీ తెలిపారు.

# తడిసిముద్దైన ఓరుగల్లు నగరం

- రెండ్రోజులుగా కురుస్తున్న భారీవర్షాలు
- అరువులు అలుగు పారుతున్న చెరువులు
- ముంపులో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు

వరంగల్, జూలై 26 (మనం న్యూస్): రెండ్రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు ఓరుగల్లు నగరం తడిసిముద్దైంది. కుంటలు, చెరువులు పూర్తిగా నిండుకున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా చెరువులు అలుగు పారుతున్నాయి. పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడి.. రవాణా సేవలు నిలిచిపోయాయి. ఇప్పటికీ కొన్ని లోతట్టు ప్రాంతాలు, కాలనీలు వరదలో చిక్కుకోవడంతో ముంపువాసులు ఆందోళన చెందుతున్నారు. హంటర్ రోడ్డులోని బొందివాగు పొంగడంతో.. సంతోషిమాతనగర్, ఎన్టీఆర్ నగర్, గణేశ్ నగర్ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నీటిలో చిక్కుకున్న వారికోసం వరంగల్-హనుమకొండ నగరాల్లో 8 పునరావాస కేంద్రాల్ని మహానగర పాలకసంస్థ ఏర్పాటు చేసింది. వివేకానంద కాలనీ, ఎస్సార్ నగర్, సుందరయ్య నగర్, డీకే నగర్, పూర్తిగా నీట మునగడంతో కాలనీవాసులకు ఇబ్బందులు తప్పలేదు. ఇళ్లలోకి వరద నీరు రావడంతో నిత్యావసర సరుకులు తడిసి ముద్దయ్యాయని బాధితులు వాపోయారు. కాలనీవాసులను విపత్తు నిర్వహణ సిబ్బంది ప్రత్యేక పడవల ద్వారా పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ వరుస వర్షాలకి చెరువులు, కుంటలు అలుగులు పారడంతో రవాణా వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. కొత్తపల్లి వైపు వెళ్లే బుర్కపల్లి వాగు పొంగడంతో.. రాకపోకలు నిలిచిపోయాయి. వేలుబెల్లి కత్తర్లవాగు పొంగిపొర్లుతుంది. నర్సంపేట నుంచి కొత్తగూడ వైపు వెళ్లే దారిలో గాదెవాగు గుంజేడు తోగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మొండ్రాయిగూడెం వాగు పొంగిప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గాంధీనగర్‌లో నరసమ్మ అనే వద్దురాలి ఇల్లు కూలింది. గూడూరు మండలం కొమ్ములవంచ శివారు భీముని పాదం జలపాతం బారీ వర్షాలకు ఉద్ధతంగా జాలువారుతుంది. పర్యాటకులను జలపాత సందర్శనానికి రాకూడదని అటవీ అధికారుల హెచ్చరిక బోర్డులు పెట్టారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు నిండి మత్తడిపోస్తున్నాయి. వర్ధన్నపేట వద్ద ఆకేరువాగు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. వాగు ఉద్ధతికి మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోయింది. తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమికోన్నత పాఠశాల.. పోలీస్‌స్టేషన్‌ని వరద చుట్టుముట్టింది. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై 6 అడుగుల మేర వరద నీరు ప్రవహించింది. క్రలోడ్‌తో వెళ్తున్న ఓలారీ నీటిలో చిక్కుకోగా డ్రైవర్, క్లీనర్ ప్రాణాలతో బయటపడ్డారు. 6 గంటల పాటు వాహనదారులు.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏజెన్సీ గ్రామాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో.. ఓ వ్యక్తి చేపల వేటకు వెళ్లి వాగులో గల్లంతయ్యాడు. బోధపురం గ్రామపంచాయతీ సీతారాంపురం గ్రామానికి చెందిన బొగ్గుల బండిగా... పోలీసులు గుర్తించి గాలింపు చర్యలు చేపట్టారు. ఎగువన కురిసిన వర్షాలకు కుంటలు, చెరువులు మత్తడులు దూకి.. రామప్ప సరస్సులోకి చేరుతున్నాయి. చేపలు వరద నీటికి ఎదురెక్కడంతో జంగాలపల్లి, ఇంచర్ల, ములుగు, బరిగలపల్లి మత్స్యకారులు, యువకులు చేపలు పట్టారు.

### లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి : మంత్రులు

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం శివారులోని ఆకేరువాగు వరద ఉద్ధతిని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాఠోడ్ పరిశీలించారు. వరద పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కుండపోత వర్షాలతో ఇళ్లలోకి నీరు చేరి నిరాశ్రయులైన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు వరదల వల్ల ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీఎం కేసీఆర్‌కు పోస్ట్ కార్డు లేఖలు



మరిపెడ, జూలై 26 (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో జర్నలిస్టులు పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ కు జర్నలిస్టుల సమస్యలను తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు - ఇల్లు ఇవ్వాలని. హెల్త్ కార్డులు పనిచేసే విధంగా చూడాలని, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, దళిత జర్నలిస్టులందరికీ నేరుగా దళిత బంధు వర్తింపచేయాలని, తదితర డిమాండ్లతో కూడిన అంశాలను పోస్టుకార్డులో సీఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సభ్యులు జిన్న లచ్చయ్య, మండల అధ్యక్షులు అక్తర్ పాషా, సీనియర్ జర్నలిస్టులు గాడిపెల్లి శ్రీశైలం, గంధసిరి ఉప్పలయ్య, పోతుల గోవర్ధన్, పస్నాధుల వేణుగోపాల్, మచ్చ రాజేష్, మెరుగు సంజీవ, దోమల శ్రీనివాస్, చంద్రశేఖర్, బోడ శ్రీను, తప్పట్లా సురేష్, గంధసిరి చిన్న ఉప్పలయ్య, చింతవెంకన్న, పోస్ట్ వెంకన్న, తదితరులు ఉన్నారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డోర్నకల్ నియోజకవర్గ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్



డోర్నకల్, జూలై 26 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రం లో గత 4 రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు డోర్న కల్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులునెహ్రూ నాయక్ సూచించారు. మున్నేర్, ఆకేరు, పాలేరు, వాగులు ఉధృవంగా ప్రవహిస్తున్నాయని, నీటి ప్రభావం పెరిగే అవకాశం ఉందని, ప్రజలు వాగుల దగ్గరికి వెళ్లొద్దని అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు అని అ న్నారు. విద్యా సంస్థలకు రెండురోజులు సెలవుల నేపథ్యంలో పిల్లలకు బయటికి రాకుండా తల్లి దండ్రులు ఇంట్లోనే ఉంచాలని సూచిం చారు. వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు బయటకు రావద్దని అన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియ నాయక్



ఇల్లందు, జూలై 26(మనం న్యూస్) : భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి, అత్యవసర అయితే తప్ప బయటకు రాకూడదు ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ పేర్కొనానరు. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వాగులు, చెరువుల నిండు కుండాలగా మారి పొంగిపొర్లుతున్నాయని, పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి, ప్రజలు గమనించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగువన కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చెక్ డ్యాములు ఉగ్రరూపం దాల్చింది, చెరువులో వాగులల పరివాహక ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనానరు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్ర త్తలు తీసు కోవాలని అధికారులకు సూచించారు.

## అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

- ఎస్పీ డాక్టర్ వినీత్ జి



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 26 (మనం ప్రతినిధి) : గత కొద్ది రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అత్యవస రమైతే తప్ప బయటకి రావద్దని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుం దని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొంద గలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహ కరించాల్సిందిగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల కారణంగా బ్లాక్ అయిన రహదారులను జాగ్రత్తగా దాటాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజ ర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదని, చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని ఎస్పీ డాక్టర్ వినీత్ జి ప్రజలను అప్రమ త్తం చేశారు. వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది.కావున పరిమిత వేగంతో నడపాలని, వర్షాల కారణంగా ప్రభలే విషజ్వరాలు, అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సాధ్యమైనంతవరకు కా చి చల్లార్చిన నీటిని త్రాగడం వలన ఎలాంటి వ్యాధుల బారిన పడకుం డా కాపాడుకోవచ్చని, అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలని భద్రాద్రి కొత్తగూడెంజిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ జి ప్రజలకు సూచించారు.

# సకాలంలో రుణాలు అందించాలి

- నిర్దేశిత లక్ష్యాలను బ్యాంకులు చేరుకోవాలి
- బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో కలెక్టర్ విపి గౌతమ్





ఖమ్మం, జూలై 26 (మనం బ్యూరో): బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు త్వరితగతిన చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. 2022-23 వార్షిక ఋణ ప్రణాళికలో మార్చి 2023 వరకు 3403 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, దీనిలోనే వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1646 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 6579 మంది రైతులకు 13400 ఎకరాలకు సంబంధించి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు జారిచేసినట్లు, ఇట్టిపట్టాలు భూరికార్డులు ధరణిలో నమోదు ఉండదని ఆయన అన్నారు. ఇట్టి రైతులు పంట రుణాల కొరకు బ్యాంకులను సంప్రదించినప్పుడు బ్యాంకర్లు ధరణి నమోదు గురించి అడుగుతున్నారని, ఇట్టి రైతుల జాబితా బ్యాంకర్లకు పంపుతున్నట్లు, ఇట్టి జాబితా ప్రకారం ఆయా రైతులకు పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 90 కోట్లు ఇవ్వడం జరిగొందని, విద్యా ఋణాలుగా 30 కోట్లు, గృహ ఋణాలుగా 77 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 6970 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 3417 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 10387 కోట్లు బ్యాంకుల ద్వారా అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న పేదలకు అట్టి స్థలాల క్రమబద్ధీకరణ కు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అట్టి వారికి గృహ నిర్మాణ రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎస్సి, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని సూచించారు. జిల్లాలో 16642 మహిళా సంఘాలకు 2023-24 సంవత్సరానికి రూ. 93168.82 కోట్ల ఋణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, దీనిలో జూన్ నెలాఖరుకు 748 సంఘాలకుగాను 5599.73 కోట్లు అందించి 40.35 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని ఆయన అన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే అందించాలని, రెన్యువల్ లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. మెప్మా క్రింద 766 సంఘాలకు గాను ఇప్పటి వరకు 135 సంఘాలకు రూ. 1653.55 లక్షలు ఋణాలుగా అందించడం జరిగిందని, అలాగే వీధి వ్యాపారులకు అందించే ఋణానికి సంబంధించి జిల్లాలో 17225 వీధి వ్యాపారులకు మొదటి టర్మ్ రుణాల క్రింద 17111 లక్షలు, 6563 మంది వ్యాపారులకు రెండవ టర్మ్ క్రింద 6430 లక్షలు, మూడవ టర్మ్ క్రింద 361 మంది వ్యాపారులకు 337 లక్షలు అందించినట్లు ఆయన తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. రాబోయే 2023-24 సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక ఋణ ప్రణాళికను జిల్లా కలెక్టరు విడుదల చేశారు. జిల్లాలో 6432.40 కోట్ల ఋణ లక్ష్యంగా నిర్ణయించినట్లు, దీనిలో వ్యవసాయరంగానికి 4966.66 కోట్లు, సూక్ష్మ ఋణ ప్రణాళికకు 520.64 కోట్లు, విద్యారంగానికి 236.60 కోట్లు, గృహ నిర్మాణానికి 464.40 కోట్లు, ఇతర మౌళిక వసతులకు 31.45 కోట్లు, సోలార్ ఎనర్జీ సంబంధించి 18.38 కోట్లు బ్యాంకుల ద్వారా ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ వైభవ్ వ్యాస్, నాబార్డ్ డిపిఎం సుజిత్, ఎస్బిఐ ఆర్ఎం విజయ్ కుమార్, ఎపిజివిబి ఆర్ఎం విజయ్ భాస్కర్ గౌడ్, యూబీఐ సీనియర్ మేనేజర్ అచ్యుత్ శ్రీరావ్, డిసిసిబి సిఇఓ వీరబాబు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణా నాయక్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులందరూ సహాయ చర్యల్లో పాల్గొనండి

- ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి పిలుపు



ఖమ్మం, జూలై 26 (మనం న్యూస్): ఎడతెరిపి లేకుండా గతకొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకులోతట్టు ప్రాంతాలన్ని జలమయమేయాయని ఈ నేపథ్యంలో ఆప్రాంతాల్లో నివసించే వారికి కావాల్సిన తక్షణ సహాయ చర్యల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పాల్గొనాలని ఆపార్టీ ప్రచార కమిటీకో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం, ఆహారం, మంచినీటి సదుపాయం కల్పించడం, వర్షాల కారణంగా జ్వరం, జలుబు తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రాథమిక చికిత్స అందించడంలాంటి వాటిలో కీలకంగా వ్యవ హరించాలని సూచించారు. ఏఒక్కరికి కూడా ఇబ్బందులు కలగకుండా తమ వంతు సేవలను అందించాలని కోరారు.

## వర్షంలోనే పంచాయతీ కార్మికుల సమ్మె



ఇల్లందు, జూలై 26 (మనం న్యూస్) : భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇల్లెందు ఎండిఓ కార్యాలయం ముందు కార్మికులు గొడుగులతో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా కో- కన్వీనర్ జటంగి వెంకన్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచి పర్మినెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని అమలు చేయాలని, పీఎఫ్-ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని తదితర 14 రకాల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 21 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనేసమ్మె డిమాండ్లను పరిష్కరించి,సమ్మెను విరమింప చేసే విధంగా కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారంకై జులై 27న చలో కలెక్టరేట్‌కు కార్మికులందరు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల జేఏసీ చైర్మన్ తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామిశెట్టి నరసింహారావు, రామళ్ల మోహన్ రావు, జి.లక్ష్మ ణ్,వై.రాధాకృష్ణ,గోపి, బానోతుకిషోర్, ఎగ్గి విజయ్ కుమార్, కారంగుల: కిరణ్, ఆర్కే, అజ్మీర శ్రీను, కుంజశ్రీను, మొగిలి, తాటి సుమలత, పడిగకోటి తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న గోదావరి వరద పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- ప్రజలు అధికారుల సూచనలు పాటించండి



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 26 (మనం ప్రతినిధి) : భద్రాచలం వద్ద గోదావరి బుధవారం 6 గంటలకు 46.20 అడుగులకు చేరినట్లు జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అల తెలిపారు. గోదావరి నుండి 10లక్షల 59 వేల 950 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ముంపుకు గురయ్యే పరివాహక ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి దృష్ట్యా ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేయాలని, ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావొద్దని సూచించారు. పొంగిపొర్లుతున్న వాగులు దాటొద్దని చెప్పారు. రహదారులపైకి నీరు చేరిన ప్రాంతాల్లో ప్రజలు రవాణా చేయ డానికి అవకాశం లేకుండా బారికేడింగ్, ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని రెవిన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

## వర్షాలు, వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



మణుగూరు, జూలై 26 (మనం న్యూస్) : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పర్యటించారు. గత మూడు రోజులుగా ఏకతాటిగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో లోతట్టు వరద ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విస్తృతంగా పర్యటిస్తు జెసిబి సహాయంతో స్వయంగా దగ్గరుండి సహాయక చర్యలు చేయించారు. విరామం లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలను అధికారులను అప్రమత్తం చేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే లోతట్టు ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# సమస్య మీది... పరిష్కారం శీనన్నది..!

- అండగా ఉంటాం... ఆదుకుంటాం
- యూనియన్ ఆటో డ్రైవర్లందరికీ హెల్త్ కార్డులు ఇస్తాం
- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ దయాకర్ రెడ్డి



ఖమ్మం, జూలై 26 (మనం న్యూస్): ఆటోడ్రైవర్లకు ఏ కష్టామొచ్చినా ఏ ఆపదొచ్చినా ఆదుకునేందుకు మన పొంగులేటి శీనన్న ఉన్నారని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ దయాకర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. నగరంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఐఎన్‌టియూసి యూనియన్ నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షతన ఆటోడ్రైవర్ల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జనగర్జనను సఫలీకృతం కాకుండా చేసేందుకు కొంతమంది బీఆర్ఎస్ పార్టీకిచెందిన ఆటోయూనియన్ నాయకులు విఫలయత్నం చేశారన్నారు. సభ సందర్భంగా శీనన్నపై అభిమానంతో ఆటోలకు మైక్‌లను కట్టుకుని తిరిగిన ఆటోడ్రైవర్లను వేధింపులకు గురిచేయడాన్ని తానే స్వయంగా గమనించినట్లు తెలిపారు. ఈక్రమంలో కాంగ్రెస్‌లో చేరగానే ఆటోడ్రైవర్లందరినీ ఏకతాటిపైకితెచ్చి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేయాలని భావించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నగరంలో ఉన్నటువంటి ఆటోఅడ్డాలలో కాంగ్రెస్‌పార్టీ, శీనన్న సానుభూతి పరులను భయభ్రాంతులకు గురిచేయడంకూడా తమ దృష్టికి వచ్చిందన్నారు. ఏఒక్కఆటోడ్రైవర్ సోదరుడుకూడా భయపడాల్సిన అవసరం లేదని శీనన్న పక్షాన తామంతా అండగా ఉంటామన్నారు. ప్రస్తుత ఐఎన్‌టియూసి నాయకుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏర్పాటు అవుతుందని తెలిపారు. మన యూనియన్ లోని ఆటో డ్రైవర్లందరికీ కిమ్స్ హాస్పిటల్ తరుపున 50 శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో యూనియన్ పరమైన లేదా వ్యక్తిగత పరమైన ఎలాంటి సమస్య వచ్చినా ఆ సమస్యను వెంటనే మన పొంగులేటి శీనన్న దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్ యాదవ్, పల్లెబోయిన చంద్రయ్య యాదవ్, ఓబీసీ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, ఐఎన్‌టియూసి నగర ప్రధాన కార్యదర్శి సిహెచ్. విప్లవ్ కుమార్, జంగిపల్లి ప్రసాద్, బొల్లిని నాగరాజు యాదవ్, ఎస్.కె. సత్తార్, బొడ్డు సైదులు, వీరయ్య గౌడ్, బాబు, ప్రసాద్, నర్సింహారావు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## కుంభవృష్టి వర్షంతో మణుగూరు అతలాకుతలం

- ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్న కట్టువాగు
- రోడ్లన్నీ జలమయం
- పలు కాలనీలలో ఇండ్లలోకి నీళ్లు



మణుగూరు, జూలై 26(మనం న్యూస్) : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో అర్ధగంట,ఒక గంట గట్టిగా వర్షం పడితే చాలు మున్సిపాలిటీ పరిధిలో సగానికి పైగా గ్రామాలలోని ప్రజలు గజ గజ వణికి పోతున్నారు. ఎక్కడికి అక్కడే వరద నీటితో నిండి పోవడం వల్ల రోడ్లన్నీ నీటి మయం అయ్యాయి. అశోక్ నగర్ ఆదర్శ్ నగర్,బాపనకుంట సురక్ష బస్టాండ్, ఐలమ్మ నగర్‌లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు భయం భయంగా గడుపుతున్నారు. మణుగూరు ఆటోనగర్ ప్రధాన రహదారిపైన పలుచోట్ల అంబేద్కర్ సెంటర్ దగ్గర్లో, సురక్ష బస్టాండ్ ఏరియా మోకాల్లోతు నీళ్లతో ప్రధాన రహదారిపై ప్రవహించడం వలన వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. వర్షం నీరు వెళ్లేందుకు దారి లేక రోడ్లపై మోకాళ్ళలోతు మేరకు వరద నిలిచిపోతుంది .దీనికి కారణం సరైన పట్టణ ప్రణాళిక లేకపోవడమే, ఉన్న ప్రణాళిక అమలు కాకపోవడమే అని అధికారులు చెపుతున్నారు. శేషగిరి నగర్‌లోని నాయుడు కుంటచెరువు ప్రాంతాలలో, ఎస్బిఐ బ్యాంకు, పాత ఆంధ్ర బ్యాంకు ప్రక్కనే నిర్మించిన సైడ్‌వాల్ ఆక్ర మించుకుని ఇల్లుకట్టుకొనివాటిని డెవలప్మెంట్ ఏరియాలో మార్చడంతోనే సమస్యలు వస్తున్నా యని ఇప్పటికే ఐదు సార్లు ప్రభు త్వానికి అధికారులు రిపోర్ట్ ఇచ్చిన లోతట్టు ప్రాంతాల్లో నాయుడు కుంటలో ఇండ్లకు ఇంటి నెంబర్ కేటాయించొద్దని చెప్పిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు లికిత పూర్వకంగా దరఖాస్తు ఇచ్చిన అలాంటి వాటికి ఇంటి నెంబర్లు ఇచ్చి ఇప్పటికినిండా ముంచుతున్నారు. అని ప్రజలు అనుకుంటున్నారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎడతెరిగి లేకుండా పడుతున్న వర్షానికి మణుగూరు మండలంలోని అన్ని ప్రాంతాలు జలమయంలో మునిగి ఉన్నాయి. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ఊళ్ళలో పరిస్థితులు ఇంచుమించు ఇలానే ఉ న్నాయి. ప్రణాళిక ప్రకారం డెవలప్మెంట్ జరిగేలా మాస్టర్ ప్లాన్ తీసుకొచ్చి అమలు చేస్తూనే ముప్పు నుంచి బయట పడొచ్చు. కనీసం ఇప్పటికయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని అని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి అనుదీప్

భద్రాచలం, జూలై 26 (మనం న్యూస్) : భద్రాచలంలో వరద ముంపు ప్రాంతాలైన తాలిపేరు, విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీరు తొలగింపు, నన్నప నేని మోహన్ పాఠశాలను వరద సహాయ చర్యల ప్రత్యేక అధికారి అనుదీప్ బుధవారం పరిశీలించారు చర్ల మండలంలోని తాలిపేరు, భద్రాచలంలోని విస్తాకాంప్లెక్స్, నన్నపు నేని మోహన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలిపేరు ప్రాజెక్టును వరద నీరు చేరుతున్నందున దాదాపు రెండు లక్షల క్యూసెక్కులు నీటిని దిగువకు వదులు తున్నట్లు చెప్పారు. లోతట్టు ప్రాంత ప్రజలను కేంద్రాల తరలించాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలోని ప్రజలు పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు ఇక్కడే ఉండాలని చెప్పారు. నాణ్యమైన ఆహారం అందించాలని చెప్పారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు రావద్దని ఆయన సూచించారు. ఏదైనా అత్యవసర సేవల కోసం కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీటి తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరా యంగా నీటిని తోడేందుకు మోటార్లు ఏర్పాట చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనల్లో ఇరిగేషన్ ఈ ఈ రాం ప్రసాద్, చర్ల, భద్రాచలంతహసీల్దార్లు భరణి, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి

- జూలై నెలలోనే 3 సార్లు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- రాత్రికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం
- ముంపు ప్రాంతంలో పర్యటించిన ప్రత్యేక అధికారి అనుదీప్



భద్రాచలం, జూలై 26 ( మనం న్యూస్): గోదావరి ప్రవాహం దోబూచులాడుతోంది. జూలై నెలలోనే భద్రాచలం వద్దగోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరిక మూడుసార్లు దాటింది. భద్రాచలం వద్ద 42 అడుగులకే రామాలయం ప్రాంతం, అశోక్‌నగర్ కొత్తకాలనీ, సుభాష్ నగర్ కాలనీలోకి నీరు చేరుకుంది. బుధవారం రాత్రికి భద్రాచలంవద్ద రెండవ ప్రమాద హెచ్చరిక 48 అడుగులు ఉంటుందని అంచనావేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీవర్షాలకు ప్రాజెక్టులన్ని నిండుకుండలా త యారయ్యాయి. తాళిపేరుప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో రెండులక్షల క్యూ సెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో భద్రాచలంవద్ద గోదావరి గంట,గంటకు పెరుగుతోంది. ఇప్పటికే భద్రాచలం చర్ల ప్రధాన రహదారిపై గోదావరి నీరు చేరి భద్రాచలం, దుమ్ముగూడెం, చర్లమండలకు రాకపోకలకు అంతరాయంకలిగింది. గోదావరిలోతట్టు ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు చేర్చాలని, అధికారులు అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో వరద సహాయక ప్రత్యేక అధికారి అనుదీప్ పర్యటించారు. ఎగువన ఉన్న ప్రాజెక్టులోకి భారీగా వరదనీరుచేరుతున్నదని, ముంపు ప్రాంత గ్రామాలపై యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికార యంత్రాగాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భద్రాచలం నుండి చర్లవెళ్ళు రహదారి పెకి సత్యానారాయణపురం, ఆర్ కొత్తగూడెం వద్ద రోడ్డుపైకి వరదనీరు చేరినందున రాకపోకలు నియంత్రణ చేయాలని చెప్పా రు. ప్రజలు రవాణా చేయకుండా బారికేడింగ్ ఏర్పాటుతో పాటు ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎడతెరిపి లేకుండా వర్షం వస్తున్నదని ప్రజలు ఇళ్ళ నుండి బయటికి రావొద్దని చెప్పారు. వాగులు పొంగి ప్రవహిస్తున్నందున రైతులు వ్యవసాయ పనులకు వెళ్ళొద్దని, ప్రజలు కూడా దాటే ప్రయత్నం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

## మణిపూర్ ఘటనలపై న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసనలు



ఇల్లందు, జూలై 26 (మనం న్యూస్): ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయితీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనను నిరసిస్తూ నిరసన ప్రదర్శన చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు మాట్లాడుతూ మణిపూర్లోస రెండు నెలలకుపైగా పెత్తందారి మోయితీలకు, గిరిజన జాతుల మధ్య తీవ్రమైన అంతరాలు ఏర్పడి అమానవీయమైన ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. గిరిజనేతరులైన మోయితీలను ఎస్టి జాబితాలో చేర్చాలనే నిర్ణయాన్ని వ్యతిరేకించినందుకు గిరిజన జాతులపై బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం హింసకు పురికొల్పిందని విమర్శించారు. కొండ ప్రాంతంలో నివసించే ఆదివాసిలను వెళ్లగొట్టి అడవిలోని సంపదను పెట్టుబడిదారులకు అప్పచెప్పాలని కుయుక్తి ఎందులో ఉందని విమర్శిం చారు. బీరేన్‌సింగ్, మోడీ బిజెపి ప్రభుత్వాల ప్రోద్బలంతోనే జరుగుతున్నాయని విమర్శించారు. ఇంతజరిగుతున్నా ప్రధాని మోడీ నామమాత్రంగాస్పందించడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఘటనలను నివారించాలని, కారణ మైన వారిని కఠినంగా శిక్షించి, శాంతి భద్రతలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు చింత నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యూ డెమొక్రసీ డివిజన్ నాయకులు ఎట్టి నరసిం హారావు, పూణెం కోటయ్య, గొగ్గెల రాజు, మర్రిగూడెం సర్పంచ్ చింత రజిత న్యూడెమొక్రసీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆదోని ఏరియా సర్వతోముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు సిటీ, జూలై, 26, మనం న్యూస్ : ఆదోని ఏరియా సర్వతోముఖాభివద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సజన అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని ఏరియా డెవలప్మెంట్ పై సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి వర్యుల సూచనల మేరకు ఆడా యొక్క స్వరూపాన్ని మార్చే విధంగా పెద్ద ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పంది కోన రిజర్వాయర్ ద్వారా కుడి,ఎడమ కాలువ ల కింద నిర్దేశించిన 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీటి సరఫరాకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడం, సి.బెళగల్ ట్యాంకు సామర్థ్యాన్ని పెంచి మైక్రో ఇరిగేషన్ ద్వారా సాగు నీరు,తాగునీటిని అందించడం, ఆస్ప రి ప్రాంతంలోని 10 చెరువులకు హంద్రీ నీవా ద్వారా నీటిని అందించడం పై ప్రతిపా దనలు రూపొందించాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే రోడ్లు భవనాల శాఖ ద్వారా రోడ్ల తో ఉద్యోగ అవకాశాలు గల ప్రదేశాలు, అటు కర్ణాటక ఇటు ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్య ప్రదేశాలకు, విద్యా కేంద్రాలకు , పర్యాటక ప్రదేశాలకు అనుసంధానం చేయగలిగితే ఈ ప్రదేశము అభివద్ధి చెందుతుందని, ఆ మేరకు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఎస్ ఈ ని ఆదేశించారు. టెక్స్టైల్ పార్క్, బవనాసి వ్యవసాయ క్షేత్రం లో ఫాడర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌తో పాటు అమూల్ మోడల్ లో టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అధ్యయనం చేయాల్సిందిగా పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఆదోని, దేవనకొండ ప్రాంతాల్లో ఆనియన్ స్టోరేజ్ గోడౌన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవనకొండ ప్రాంతంలో ఆనియన్ స్టోరేజ్ గోడౌన్ ఏర్పాటుకు ఒక ఎకరా భూమిని గుర్తించాలని పత్తికొండ ఆర్డిఓ మోహన్దాస్ ను ఆదేశించారు. గోడౌన్ ఏర్పాటు లో డిఆర్‌డిఎ పిడి తగిన సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. జీవనోపాదుల కింద 11 వేల యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి లైవ్లీ హుడ్ కమిటీ ఏర్పాటు చేసి, పురోగతిపై తరచూ సమీక్షించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను ఆదేశించారు. జిల్లాలో సోలార్ డ్రైయింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, అందుకు అవసరమైన ఉల్లిని మన వద్దే పండించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు.. కనీసం 10,000 ఎకరాల్లో ఉల్లిని పండించే విధంగా, అందులో పండించిన ఉల్లిని కచ్చితంగా మనమే కొంటామని, తగిన ధరను చెల్లిస్తామని రైతులకు తెలియచేయాలని కలెక్టర్ సూచించారు.. ఇందుకోసం ఎఫ్‌పిఓ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదోని ప్రాంతంలో ఉన్న రామజల చెరువు సుందరీకరణ, గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామంలోని దామోదరం సంజీవయ్య ప్రాజెక్టు నందు బోటింగ్, రెస్టారెంట్ తదితర టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుపై ఆదోని సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. సదరు అంశంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆడా మరియు టూరిజం అధికారులు కలిసి ఎంఓయు లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టూరిజం అధి కారులను ఆదేశించారు.



ఆదోని ప్రాంతంలో ఉన్న వసతి గహాల మర మ్మత్తులు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. ఆడా పరిధిలో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలు ఎన్ని ఉన్నాయని వెరిఫై చేసి నివేదిక ఇవ్వాలని డీఈవో ను ఆదేశించారు. ప్రతివారం ఒకసారి ఆడా సమావేశాన్ని సబ్ కలెక్టర్ లెవెల్ లో చేసుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి కలెక్టర్ ఆధ్వర్యంలో ఆడా సమావేశము జరిగేటట్లు చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు సూచించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో సిపిఓ అప్పలకొండ డిఆర్డిఏ పి డి నాగ శివ లీల, ఇరిగేషన్ ఎస్ ఈ, ఆర్అండ్‌బిఎస్ఈ తదితర అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా మారినేని శ్రీకాంత్



పత్తికొండ, జూలై 26, మనం న్యూస్ : టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కే ఈ శ్యామ్ కుమార్ ఆద్వర్యంలో పత్తికొండ పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా మారినేని శ్రీకాంత్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత పట్టు దలతో అన్ని రంగాలలో దూసుకువెళ్తుంద ని రాజకీయ రంగంలో కూడా యువత ముందు రావలసిన అవశ్యకత ఎంతైనా ఉందని యువతకు ఆయన పిలుపుని చ్చా డు ఇప్పుడు ఉన్న పరిస్థితులలో యువత మన రాష్ట్ర భవిషత్ కోసం మన భావితరాల కోసం కచ్చితంగా ముం దుండి ఈ నాలుగు సంత్సరాలలో రాష్ట్రం ఏవిదంగా నష్ట పోయింది. మన ప్రజలు ఏవిదంగా నష్టపో యారు అన్న విషయాలను ప్రజలకు తెలి యజేసే బాధ్యత యువతపై ఉంది అని అన్నారు. ఈ కార్య క్రమంలో మనోహర్ చౌదరి, రామానాయుడు, పత్తిపాటి ప్రకాష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బంగారు ఉంగరం అప్పగింత



మహానంది, జూలై 26, మనం న్యూస్ : మహానంది పుణ్యక్షేత్రంలోని కొనేరులో భక్తుడు జారవిడుచుకున్న బంగారు ఉంగరాన్ని వెతికి అప్పగించినట్లు దేవస్థానం సూపర్డెంట్ ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం నాందేడుకు చెందిన బాలాజీ అనే భక్తుడు శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల దర్శనార్థమై వచ్చాడు. కొనేరులో స్నానమాచరిస్తుండగా ఉంగరం జారీ కొనేరులో పడి పోయింది. విషయం దేవస్థానం అధికారులకు తెలపడంతో స్థానిక చెంచు యువకునితో వెతికించి ఎస్ ఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో భక్తునికి అప్పగించారు. భక్తుడు దేవస్థానం వారికి కతజ్ఞతలు తెలిపారు. వేరివెంట టెంపుల్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, రెగార్డు బొబ్బిలి, తదితరులు ఉన్నారు.

## రాయలసీమ జిల్లాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

- టీడీపీ ఇన్చార్జి కేఈ శ్యాంబాబు



పత్తికొండ, జూలై 26, మనం న్యూస్ : రాయ లసీమ జిల్లాలు అభివద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని పత్తి కొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇ న్చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు బుధవారం పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మిషన్ రాయలసీమ కరపత్రా లును పత్తికొండ తెలుగుదేశం పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి కేఈ శ్యామ్ బాబు చేతుల మీదుగా తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ విడుదల చేయ డం జరిగింది ఈ సందర్భంగా కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధి కారం లోకి వచ్చిన తరువాత మన వెనుక బడిన రాయల సీమ జిల్లాలకు ఎటువంటి అభివద్ధి కార్యక్రమాలు చేపడతా మని ఈ కరపత్రాల ద్వారా ప్రజలకు వెళ్ళడిచడం జరుగు తుంది అని రాయలసీమ జిల్లాల అ భివధి ఒక్క టీడీపీ తోనే సాధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మ య్య చౌదరి, రాజన్న యాదవ్, లక్ష్మీనారా యణ వెల్దుర్తి మండలం సుధాకర్ గౌడ్, నర సింహులు యాదవ్, రామళ్ళకోట హరికష్ణ, రామాంజనేయులు, హరి, బాలప్ప, మోహన్, ఉదయ్, గుడి ఎల్లప్ప, తదితరుల పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



నంద్యాల ప్రతినిధి. జూలై 26, మనం న్యూస్ : చైతన్య కళాభారతి స్వచ్ఛంద సంస్థ నంద్యాల వారు రామకష్ణ డిగ్రీ కాలేజ్ ఆడిటోరియంలో హీట్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో నంద్యాల కర్నూలు నుండి వచ్చిన 41 హెచ్ఐవి పాజిటివ్ ముస్లిం విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహార ధాన్యములను విద్యాసామాగ్రి పంపిణీ చేసినట్ లువాసగిరి విజయ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇస్సాకు భాష, రామకష్ణ విద్యా సంస్థను అధినేత అయిన జి రామకష్ణారెడ్డి, అడిషనల్ డీఎంహెచ్వో అయినా శారదాబాయి, జిల్లా లెప్రసీ టిబి అధికార్రైన డాక్టర్ జి చంద్రశేఖర్, నేస్తం అధికారైన సుధారాణి, వైఆర్‌టికే సెంటర్ ప్రసాద్, వాసగిరి విజయ భాస్కర్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది అలాగే ప్రతినిధి అయిన కుమారి వరలక్ష్మి కూడా పాల్గొన్నారు.

## పతకాలతో తిరిగి వచ్చిన కరాటే క్రీడాకారులు

- కర్నూలుకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్



కర్నూలు క్రీడా, జులై 26, మనం న్యూస్ : విశాఖపట్నం భీమిలి కింగ్స్ ప్యాలెస్ లో 23వ తారీకున జరిగిన 3 వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్‌లో జిల్లా క్రీడాకారులు 30 పథకాలతో తిరిగివచ్చారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు కోలా ప్రతాప్ ప్రకటించారు. బంగారు పతకాలు సాధించిన కరాటే క్రీడాకారుల్లో చైతన్య, ఇస్మాయిల్, రాజీవ్ మనోహర్, మహమ్మద్, శాన్వి, జీవన్, గౌడ్, మాధవన్, జీనత్, అరాష చక్రి నాతోపాటు రజిత కాంక్ష పథకాలు సాధించిన 30 మంది ఉన్నారన్నారు. న్యాయ నిర్నేతలుగా ప్రదీప్ కుమార్ ఫయాజ్ ఇంద్ర కుమార్ ఉన్నారని ఆయన తెలిపారు. వీరందరూ పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు.

## బడి ఈడు పిల్లల నమోదు 100 శాతం పూర్తి కావాలి





- జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, జూలై 26, మనం న్యూస్ : జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక విద్యలో బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో)తక్షణమే 100 శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్ నుండి బడి ఈడు పిల్లల స్థూల నమోదు నిష్పత్తిపై మండల విద్యాశాఖ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని వాలంటరీ ద్వారా 5 నుండి 18 సంవత్సరాలలోపు బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) తక్షణమే పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.సచివాలయ పరిధిలో తక్కువ జనాభా ఉన్న ప్పటికీ గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ఎందుకు పూర్తి చేయలేక పోతున్నారని ఎంఈఓ లను కలెక్టర్ ప్రశ్నించారు. వాలంటీర్ ద్వారా ప్రతి ఒక్కరిని గ్రీన్ సర్వే చేయించి నమోదు చేయాలన్నారు. ఎన్రోల్మెంట్ చేయలేని పక్షంలో అందుకు గల సహేతుక కారణాలు వివరించాలని కలెక్టర్ తెలిపారు. పూర్తయిన సర్వేను సంబంధిత కళాశాలలు, పాఠశాలల విద్యాధికారులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చైల్డ్ ఇన్ఫో లో అప్డేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఈఓ, ఆర్ఐఓ, మండల స్పెషల్ ఆఫీసర్లను, ఎంపీడీవో లను, మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. సంజామల మండలంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే నమోదు ప్రక్రియ అధ్వాన రీతిలో ఉన్నందున సంబంధిత ఎంఈఓ 2 ఈశ్వరయ్యను ఆర్జెడి కార్యాలయానికి సరెండర్ చేయాల్సిందిగా డిఇఓ సుధాకర్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు.

గోస్పాడు మండల సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ గోస్పాడు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలో 5 నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లల స్థూల నమోదు నిష్పత్తి (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను సంబంధిత వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్, వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు సంబంధిత ఫిర్యాదులను సూచించిన రికార్డులలో నమోదు చేయాలన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన వైసీపీ నాయకులు



మంత్రాలయం, జూలై 26, మనం న్యూస్ : మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా స్లాబ్ గోడలలో నుంచి నీరు లీకు అవుతుంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల దష్టికి తీసుకెళ్లడంతో వారి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమారెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, సచివాలయ కో కన్వీనర్ వీకేసీ రాఘవేంద్ర బుధవారం పాఠశాలను సందర్శిం చారు. ఇందులో భాగంగా నీటి లికేజి ఉన్న ప్రాంతాలను పరిశీలించి లీకేజీ కి గల కారణాలను పరిశీలించారు. విషయాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కరుణాకర్ రెడ్డిని వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని అంతే కాకుండా పై భాగంలోని వర్షపు నీరు కిందకు వెళ్లేలా ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరలోనే పనులు ప్రారంభించి సమస్య పరిష్కారానికి కషి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆన్ లైన్ క్లాస్ లకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి విద్యా భోధన లో పురోగతి సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యా వ్యవస్థ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఎవరూ దుష్ప్రచారం చేయకూడదన్నారు. వీరితో పాటు ఉపాధ్యాయుడు రామన్న తదితరులు ఉన్నారు.



## గుంటూరులో జరుగే బీసీ సదస్సును జయప్రదం చేయండి




కల్లూరు, జూలై 26, (మనం న్యూస్) : నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో గుంటూరులో జరుగు జయె బిసి సదస్సు ను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడు బుధవారం తెలిపారు. ఈ మేరకు కర్నూలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరులో జరుగు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న జయె బిసి సదస్సుఒంగోలు పట్టణంలోని ఏవన్ కన్వెన్షన్ ఎదురుగా గుంటూరు రోడ్డు మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతున్న జయె బీసీ సదస్సుకు రాయలసీమ జోన్లో ఉన్న బీసీ సాధికార సభ్యులు మరియు బీసీ నాయకులు అందరూ తప్పకుండా హాజరు కావలసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జే తిరుపాల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు






మంత్రాలయం, జూలై 26, మనం న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైకాపా మండల కన్వీనర్ భీమ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య లు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని చట్నీహళ్లి , మంత్రాలయం గ్రామాల్లో, ఎంపీడీవో మని మంజరి అధ్యక్షత వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో ఏదైనా ధవీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్నట్లయితే అవి పరిష్కరించడానికి ఏడాది పట్టేదని, అదే వైకాపా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న రోజుల వ్యవధిలోనే ధ్రువీకరణ పత్రాలు వాలంటరీల ద్వారా ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం దరఖాస్తు లబ్ధిదారులకు ధవీకరణ పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, సచివాలయ కన్వీనర్ రాఘవేంద్రాచారి ,చట్నెహల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు, వాలంటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవరచుకోవాలి



- బాల బ్రహ్మానంద సరస్వతి



ఓర్వకల్లు, జులై 26, (మనం న్యూస్) : ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంచుకోవాలని నైమిశారణ్య పీఠాధిపతులు, హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. మండల పరిధిలోని కాల్వబుగ్గ క్షేత్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. దేవస్థానం కార్యనిర్వాహకులు డిఆర్ కెవి.ప్రసాద్, చైర్మన్ గుర్రాల చెన్నారెడ్డి, ప్రధానార్చకులు కళ్ళే లక్ష్మీనారాయణ శర్మ పీఠాధిపతికి ఆలయ మర్యాదల తో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మానంద సరస్వతి ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివలీల విలాస లింగతత్వం గురించి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం శివనామ స్మరణ, ప్రతి సోమవారం లింగాభిషేకం నిర్వహిస్తే శివుని కటాక్షం సిద్ధిస్తుందన్నారు. ముఖ్యంగా దైవ చింతన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి 'శాల సిద్ధి' : డిఇఓ



వనపర్తి ప్రతినిధి జులై 26 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో, జిల్లా స్థాయిలో ఎంపిక అయిన 31 పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులకు రెండురోజుల శాల సిద్ధి శిక్షణ కార్యక్రమాన్ని డిఇఓ గోవింద రాజులు బుధవారం ప్రారంభించారు. ఉన్నత పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయుడు, ఇద్దరు ఉపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయుడు, ఒక ఉపాధ్యాయుడు శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణకు ముఖ్య అతిథిగా హాజరైన డిఇఓ గోవింద రాజులు మాట్లాడుతూ శాల సిద్ధిలో ఏడు డొమైన్స్‌లో పొందుపర్చిన విధంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల మూల్యాంకనం, పాఠశాల భౌతిక వనరులు, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల తోడ్పాటుతో పాటు సమాజ భాగస్వామ్యం తదితర అంశాలపై ఎంపిక అయిన పాఠశాలల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాలు సమగ్ర స్వీయ మూల్యాంకనం చేసి పొందుపర్చాలని సూచించారు. దీనికి అనుగుణంగా పాఠశాల ఏ స్థాయిలో ఉందో, పాఠశాలకు అవసరమయ్యే భౌతిక వనరులు ఏవి కావాలో సమకూర్చుకోవడానికి దోహదపడుతుందన్నారు. రెండు రోజుల అవగాహన శిక్షణను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాశాఖ కో-ఆర్డినేటర్స్ యుగంధర్, శేఖర్, మహానంది, తిరుపతి రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, జయశంకర్, ఆర్పీలు శంకరయ్య, లక్ష్మణ్, రాఘవేంద్ర చారి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తారాబాయి, ఎంపిక అయిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి రాజీనామా చేయాలి

- వికలాంగుల జిల్లా అధ్యక్షులు రాజ శేఖర్

అచ్చంపేట, జులై 26 (మనం న్యూస్) : మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన పదవికి రాజీనామా చేయాలని వికలాంగుల జిల్లా అధ్యక్షులు రాజ శేఖర్ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని వికాంగుల కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణిపూర్‌లో నాలుగు నెలల నుండి శాంతి భద్రతలు అదుపుతప్పాయని, సుమారు 200 మంది ప్రాణాలు పోయినా ప్రధాని మౌనం వహించడం సిగ్గు చేటని విమర్శించారు. ఈ మారణ హోమానికి ప్రధాని, ఆ రాష్ట్ర సిఎం బాధ్యత వహించాలన్నారు. మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన ఘటన భారతావని ఉలిక్కిపడేలా చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరిపి శాంతి నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనందున వేలాది మంది గిరిజనులు, పేదలు హత్యలకు, అత్యాచారాలకు బలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తెగలపై చేస్తున్న దుర్మార్గాలను కప్పిపుచ్చుకోడానికి ఇతర రాష్ట్రాలపై అబాండాలు మోపుతుందన్నారు. తక్షనమే వారిపై కఠిన చర్యలు తీసుకొని శాంతి భద్రత నెలకొల్పాలని ఆయన కోరారు.

## బదిలీపై వెళ్తున్న ఏఎస్పీకి సన్మానం



వనపర్తి ప్రతినిధి, జులై 26 (మనం న్యూస్) : వనపర్తి జిల్లా ఏఎస్పీ షాకీర్ హుస్సెన్ సౌత్ జోన్ హైదరాబాద్‌కు ఏసిపిగా బదిలీపై వెళ్తున్నందున ముస్లి సోదరులు బుధవారం శాలువా, పూల బొకేతో సన్మానించారు. ఏఎస్పీగా మీరు చూపించిన ఆధరాభిమానాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ఎం. నీలస్వామి, ఖాదర్‌ఖాన్, కో- ఆప్షన్ సభ్యులు ఎండి రహీం, అబ్జాలుద్దీన్, ఎండి. అన్నీష్‌లు తెలిపారు. వనపర్తితో ఎస్ఐగా, సిఐగా, ఏఎస్పీగా నన్ను ఎంతో ఆకట్టుకున్న ఈ ప్రాంత ప్రజలను ఎప్పటికీ గుర్తించుకుంటానిని షాకీర్ హుస్సెన్ తెలిపారు.

## మైలారం గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట, జులై 26 (మనం న్యూస్) : బల్మూరు మండల పరిధిలోని మైలారం గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన బుధవారం శ్రీకారం చుట్టారు. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణాలకు గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని, గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని పాఠశాలలో అదనపు గదులు, వాటర్ ట్యాంక్ కావాలని ఎమ్మెల్యేకు గ్రామస్తులు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన నిర్మాణం పనులు ప్రారంభం కావడానికి అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి వెనేపల్లి అరుణ, పిఎసిఎస్ ఛైర్మన్ జబ్బు నర్సయ్య యాదవ్, వైస్ ఎంపిపి నారాయణ, నాయకులు దేవస్వామి, శ్రీను, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అచ్చంపేట అభివృద్ధికి పటిష్టమైన పునాదులు

- నిన్ను శాశ్వతంగా మాజీని చేయడమే ప్రజల లక్ష్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు




అచ్చంపేట జులై 26 (మనం న్యూస్) : అచ్చంపేట అభివృద్ధికి పటిష్టమైన పునాదులు వేసి చూపిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని, 100 కోట్లకు అమ్ముడు పోలేదు. రూ. 200 కోట్లతో అచ్చంపేట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకోవడానికి సిఎం కేసిఆర్ నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. నిన్ను శాశ్వతంగా మాజీని చేయడమే ప్రజల లక్ష్యమని తెలిపారు. అలాగే ఉల్పర-మొల్గర మధ్య ఉన్న దుందుభి వాగుపై రూ. 35వేల కోట్లతో వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మైనార్టీలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రూ. 2కోట్లు, రాష్ట్రంలోనే వికలాంగుల కోసం అదనంగా రూ.1000కోట్లు పెంచి వారికి తోడుగా నిలబడుతున్నట్లు చెప్పారు. సముద్ర మట్టం నుండి 600 మీటర్ల ఎత్తులో ఉన్న అమ్రాబాద్ మండలానికి నిరంజన్ షావలి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. తెలంగాణలోని ప్రసిద్ధ ఆలయాలను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతున్నారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బంగారు తెలంగాణగా తీర్చి దిద్దిన నాయకుడు సిఎం కేసిఆర్ అని వివరించారు. ప్రజల ఆశయాన్ని నెరవేర్చడం కోసం ప్రభుత్వంతో చర్చించి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్ మాట ఇస్తే మడమతిప్పడని, దేశ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే దేశ రాజకీయాలకు వెళ్లడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చేతకాని, అసమర్థులు అని ప్రజలు తీర్పు ఇచ్చి దేశంలో, రాష్ట్రంలో ఘోరంగా ఓటమి పాలు చేశారని గుర్తు చేశారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ నరసింహ గౌడ్, మండలాల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, మద్దిమడుగు ఆలయ కమిటీ ఛైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, కౌన్సిలర్ రమేస్ రావు, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శంకర్ మాదిగ, సోమ్లా నాయక్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పథకం అమలు చేయాలి

- అర్హులైన ప్రతి జర్నలిస్టును ప్రభుత్వం గుర్తించాలి
- రూ. 5లక్షల వరకు కార్పొరేట్ వైద్యం కల్పించాలి
- సిఎం కేసిఆర్‌కు పోస్టు కార్డులు
- టియుడబ్ల్యుజె(ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు మధుగౌడ్



వనపర్తి ప్రతినిధి జులై 26 (మనం న్యూస్) : తెలంగాణరాష్ట్రంలో జర్నలిస్ట్ హెల్త్ స్కీం పథకాన్ని వెంటనే అమలు చేయాలని టియుడబ్ల్యుజె(ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుండ్రాతి మధు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు బుధవారం పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ నుండి పోస్టాఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి సిఎం కేసిఆర్‌కు పోస్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని, అలాంటి జర్నలిస్టులు నేడు ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టు ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హెల్త్ కార్డు స్కీమ్ పథకాన్ని రూ. 2 లక్షల నుండి రూ. 5లక్షలకు పెంచుతున్నట్లు జీఓ విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని అభినందించారు. ఈ పథకం జర్నలిస్టులకు అమలు కావడం లేనందున ప్రత్యేకించి జర్నలిస్టుల కోసం ఆరోగ్య పథకాన్ని అమలు చేయడాని కోరారు. జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఉన్న అన్నీ ప్రభుత్వ, ప్రయివేటు కార్పొరేట్ ఆస్పత్రుల్లో జర్నలిస్టులకు హెల్త్ కార్డు పథకం వర్తించేలా అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొంతం ప్రశాంత్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, సీనియర్ జర్నలిస్టు ఉషన్న, మన తెలంగాణ రిపోస్టర్ బాషపాగ రాజు, పికిలి రాములు, జిల్లా హెల్త్ కన్వీనర్ గంధం దినేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ద్యారపోగు మన్యం, లట్టుపల్లి రవికాంత్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సిల్మార్తి ఆంజనేయులు, కుమార్, తరున్, విష్ణు, శ్యాంసుందర్, ఫారుక్ పటేల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ యాది రెడ్డి



నిజామాబాదు జిల్లా జూలై 26 (మనం న్యూస్) మహిళల పైన మరియు పిల్లల పైన లైంగిక వేధింపులు గురిచేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి అధికారులను ఆదేశించారు. బాధిత మహిళలు మరియు పిల్లలకి అందిస్తున్న పరిహారం పైన బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలపై లైంగిక వేధింపులు చాలా హేయమైన చర్యఅని తెలిపారు .ఇటువంటి జిల్లాల్లో జరగకుండాగ్రామస్థాయిలో మరియు పాఠశాలల్లో అవగాహన సదస్సులను నిర్వహించాలని తెలిపారు. మరియు బాధిత కుటుంబాలకి ధైర్యాన్ని కల్పించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. బాధిత మహిళలు, పిల్లలకి ఎలాంటి జాప్యం చేయకుండా త్వరితగతిన పరిహారం చెల్లించాలని ఆదేశించారు. పోలీసు శాఖ వారు కూడా బాధితులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన వెంటనే వారి నుండి తగు సమాచారం సేకరించి కేసు నమోదు చేసి త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి రసూల్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పిల్లలపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాలుపైన మరియు కేసులు నమోదు వివరాలను తెలిపారు. ఇప్పటి వరకు 161 కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 161 కే సులను జీవో ఎంఎస్ 28 ప్రకారం బాధితులకు మొదటి విడత పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు.98 కేసులను రెండో విడత పరిహారం ఇస్తామన్నారు. అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి మాట్లాడుతూ మహిళల పైన మరియు పిల్లలపైన లైంగిక వేధింపులు గురిచేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిల్లలపై లైంగిక వేధింపులు చాలా హేయమైన చర్య అని తెలిపారు .ఇటువంటి జిల్లాల్లో జరగకుండా గ్రామస్థాయిలో మరియు పాఠశాలల్లో అవగాహన సదస్సులను నిర్వహించాలని తెలిపారు. మరియు బాధిత కుటుంబాలకి ధైర్యాన్ని కల్పించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. బాధిత మహిళలు, పిల్లలకి ఎలాంటి జాప్యం చేయకుండా త్వరితగతిన పరిహారం చెల్లించాలని ఆదేశించారు. పోలీసు శాఖ వారు కూడా బాధితులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన వెంటనే వారి నుండి తగు సమాచారం సేకరించి కేసు నమోదు చేసి త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ సుదర్శనం బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ శ్రీమతి సంపూర్ణ, సఖి సెంటర్ కోఆర్డినేటర్ భానుప్రియ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్య కుమార్, బాల రక్షాభవన్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, లేబర్ ఆఫీసర్ యోహాన్ మరియు విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ చైల్ లైన్ డీసీపీయూ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సేవలు భేష్

- ప్రశంసించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.



నిజామాబాద్ ప్రతినిది జూలై 26(మనం న్యూస్)నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందిస్తున్నారని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశంసించారు. పేదలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు. జనరల్ ఆసుపత్రిలో రూ.1.95 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫైర్ సేఫ్టీ సిస్టం పనులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం జెడ్పి ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మేయర్ నీతూకిరణ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జొస్ ఆలుక్కాస్ జ్యూవెల్లరీ సంస్థ రోగుల సేవల కోసం ఆసుపత్రికి వితరణ చేసిన సుమారు రూ.30 లక్షల విలువ చేసే బస్సును ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం, రెడ్ క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ లకు వైద్య సేవలు అందించేందుకు సమకూర్చిన సంచార అంబులెన్స్ ను, జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిమ్యులేషన్ వర్క్ షాప్ మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు అంకిత భావంతో సేవలందిస్తూ, నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే మంచి పేరు పొందిందని అన్నారు. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర వైద్యా రోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తూ, తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దాతలు సమకూర్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసు కుంటూ రోగులకు మరింత మెరుగైన సేవలందించాలని ఆసుపత్రి సుప రింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ కు సూచించారు. ఆసుపత్రిలోని డయా గ్నొస్టిక్ విభాగం అందిస్తున్న అత్యుత్త మ సేవలకుగాను న్యాక్ అక్రిడిటే షన్ గుర్తింపు లభించడం పట్ల మంత్రి అభినందించారు. ఆస్పత్రి సూప రింటెండెంట్‌గా ప్రతిమరాజ్ బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమెకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సుదర్శన్, డిసిఎం ఎస్ చైర్మన్ మోహన్, నుడా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతి నిధులు బుస్సా ఆంజనేయులు, తోట రాజశేఖర్ పాల్గొన్నారు.

## పని ఆధారంగా పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్

- అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు



వనపర్తి ప్రతినిధి, జులై 26 (మనం న్యూస్) : జిల్లాలో నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పని ప్రదర్శన ఆధారంగా వారిని రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారితో కలిసి ఆయన చిన్మన్‌గుంటపల్లి గ్రామ పంచాయతీని బుధవారం సందర్శించారు. అక్కడ పంచాయతీ సెక్రటరీ పని తీరు, ప్రదర్శన సూచికను పరిశీలించారు. అలాగే గ్రామంలో నాటిన హరిత హారం మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్, సెగ్రిగేషన్ షెడ్, గ్రామ పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో నాలుగు సంవత్సరల సర్వీస్‌ను పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 78 మంది ఉన్నారని తెలిపారు. వారి పని ప్రదర్శన ఆధారంగా వారిని రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే అన్నీ గ్రామ పంచాయతీలు సందర్శించి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి సురేష్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీణ్ రెడ్డి, ఎల్‌పిఓ తదితరులు ఉన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించాలి

- మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ ఆదేశం



వనపర్తి ప్రతినిధి, జులై 26 (మనం న్యూస్) : వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నందున మున్సిపల్ అధికారులు లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ ఆదేశించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఉన్న కాల్వలను వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆయన బుధవారం పరిశీలించారు. ఎడతెరిపి లేని వర్షాలకు కాలనీలో లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నీళ్ల నిలిచిపోయిన విషయాన్ని తెలుసుకొని కాలనీల్లో పర్యటించారు. అనంతరం నీటిని డ్రెయినేజీల ద్వారా బయటికి పంపే ప్రయత్నం చేశారు. ప్రధానంగా వరద కాల్వలు లేని జంగిడిపురం కాలనీలో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొవడం చూసి మున్సిపల్ సిబ్బందితో నీటిని డ్రెయినేజీలకు మరలించారు. పట్టణమంతా నేడు కలియి తిరిగి మిగతా పనులు చేపడతామని ప్రజలకు వివరించారు. ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షా కాలంలో ఎవరూ చెత్తాచెదారాన్ని బయట వేయ్యొద్దని సూచించారు. రోగాన భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ ట్రాక్టర్‌లో మాత్రమే తడి, పొడి చెత్తను వేయాలని చెప్పారు. మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

# అమ్మాయిలకు అంత కోపమా?
# హర్మన్‌ప్రీత్‌ను తప్పుబట్టిన షాహిద్ అఫ్రిది!



న్యూఢిల్లీ: టీమిండియా మహిళల కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తీరును పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది కూడా తప్పుబట్టాడు. ఔట్ విషయంలో హర్మన్ ప్రీత్ అంతలా రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డాడు.బంగ్లాదేశ్తో ఇటీవల ముగిసిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన హర్మన్ ప్రీత్‌పై ఐసీసీ కఠిన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.75 శాతం మ్యాచ్ ఫీజుతో పాటు 2 మ్యాచ్లు ఆడకుండా నిషేధం విధించింది. ఇప్పటికే హర్మన్ ప్రవర్తనను టీమిండియా మాజీ క్రికెటర్ల మదన్లాల్, డయానా ఎడుల్జీ తప్పుబట్టగా.. తాజాగా షాహిద్ అఫ్రిది కూడా ఆమె తీరుపై విమర్శలు గుప్పించాడు.'భారత జట్టు విషయంలోనే కాదు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. అయితే మహిళా క్రికెట్లో ఇలాంటివి జరగడం చాలా అరుదు. ఎందుకంటే మహిళలు ఇంతగా ఆగ్రహానికి గురవ్వరు. హర్మన్ ప్రీత్‌కు విధించిన ఈ శిక్షతో భవిష్యత్తులో ఇలాంటివి జరగవనుకుంటున్నా. క్రికెట్లో దూకుడు సహజమే. అయితే నియంత్రించుకునే శక్తి కూడా ఉండాలి. హర్మన్ ప్రవర్తన హద్దులు ధాటింది. ఔట్ విషయంలో అంతగా రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదు.'అని అఫ్రిది చెప్పుకొచ్చాడు.

ఎల్‌బిడబ్ల్యూ విషయంలో అంపైర్ తప్పుడు నిర్ణయం ప్రకటించారని తీవ్ర ఆగ్రహానికి గురైన హర్మన్‌ప్రీత్ కౌర్.. తన బ్యాట్తో వికెట్లను బలంగా కొట్టింది. అంతటితో ఆగకుండా క్రీజును వీడే సమయంలో అంపైర్ను బండ బూతులు తిట్టింది. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్లోనూ అంపైర్లు ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపణలు గుప్పించింది. మరోసారి బంగ్లాదేశ్‌కు వచ్చినప్పుడు అంపైర్లతో ఎలా వ్యవహరించాలో కూడా నేర్చుకొని వస్తామని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ట్రోఫీ ఫొటో సెషన్ సందర్భంగా అంపైర్లను కూడా ఆహ్వానించాలని మాట్లాడి ప్రత్యర్థి ఆటగాళ్ల ఆగ్రహానికి గురైంది. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణించిన ఐసీసీ నాలుగు డీమెరిట్ పాయింట్స్ విధించి 2 మ్యాచ్లు ఆడకుండా కఠిన చర్యలు తీసు కుంది. ఐసీసీ చర్యలతో హర్మన్ ప్రీత్ కౌర్ ఆసియా కప్లో తొలి రెండు మ్యాచ్లకు దూరం కానుంది. ఆమె గైర్హాజరీలతో టీమిండియాను స్మృతి మంధాన నడిపించనుంది.

# టీమిండియా కొత్త జెర్సీ..

## వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు రెడీ..

## వీడియో విడుదల చేసిన బీసీసీఐ..!




కరేబియన్ దీవుల్లో ఆతిథ్య వెస్టిండీస్తో జరిగే వన్డే సిరీస్లో టీమిండియా కొత్త జెర్సీతో బరిలోకి దిగనున్నది. భారత క్రికెట్ జట్టు కొత్త జెర్సీ భాగస్వామి అయిన అడిడాస్ కొత్త జెర్సీని విడుదల చేసింది. భారత జట్టులోని ఆటగాళ్లందరూ కొత్త జెర్సీతో ఫొటోషూట్ చేసిన వీడియోను బీసీసీఐ ట్విట్టర్లో షేర్ చేసింది. పలువురు క్రికెటర్లు సైతం కొత్త జెర్సీలకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. కొత్త జెర్సీలో భారత జట్టు వెస్టిండీస్తో మూడు వన్డేలు ఆడనున్నది. అలాగే ఆస్ట్రేలియా, ఆసియా క్రీడల్లోనూ టీమిండియా అదే జెర్సీతో కనిపించనున్నది. లేత నీలం రంగు జెర్సీలో కొన్ని ముదురు నీలం గీతలు ఉండగా.. అలాగే ఎడమవైపున బీసీసీఐ లోగో ఉండేలా డిజైన్ చేశారు. అలాగే జట్టు స్పాన్సర్ డ్రీమ్ 11 పేరుతో పాటు పేరును సైతం జెర్సీ ముందు భాగంలో ఉండేలా ఏర్పాటు చేశారు. అడిడాస్ లోగో ఛాతీకి కుడి వైపున ఉంటుంది. జెర్సీపై రెండు వైపులా మూడు తెల్లటి చారల మారిదిగా స్ట్రిప్స్ ఉండగా.. కాలర్, స్లీవ్స్లో ఆరెంజ్ కలర్తో డిజైన్ చేశారు. టెస్టుల సందర్భంగా విడుదల చేసిన జెర్సీపై ఫ్యాన్స్ మండిపడ్డారు. 'డ్రీమ్ ఎలెవన్' పెద్దగా ముద్రించడం, దేశం పేరును తొలగించడంతో విమర్శలు వెల్లువెత్తాయి.

### వెస్టిండీస్ - భారత్ వన్డే షెడ్యూల్

మొదటి వన్డే: జూలై 27, కెన్సింగ్టన్ ఓవల్, బార్బడోస్రెండో వన్డే: జూలై 29, కెన్సింగ్టన్ ఓవల్, బార్బడోస్మూడో వన్డే: ఆగస్టు 1, బ్రియాన్ లారా స్టేడియం, ట్రినిడాడ్వెస్టిండీస్తో వన్డే సిరీస్ కోసం భారత జట్టురోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్మన్ గిల్, రితురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), శార్దూల్ ఠాకూర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, ఉజ్వేంద్ర చాహల్, అక్షర్ పటేల్, ముఖేష్ కుమార్.

## చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా ప్లేయర్..

# ఫ్యామీలీ మొత్తం క్రికెటర్లే!




న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్ కిమ్ గార్త్ అరుదైన ఘనతను అందుకుంది. తనతో పాటు తల్లి, తండ్రి, సోదరుడు ప్రాతినిథ్యం వహించిన దేశానికి వ్యతిరేకంగా వన్డే మ్యాచ్ ఆడి చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్లో ఇలా కుటుంబం మొత్తం ప్రాతినిథ్యం వహించిన జట్టుకు వ్యతిరేకంగా ఆడటం ఇదే తొలిసారి. అసలు కుటుంబం మొత్తం క్రికెటర్లుగా ఉండటమే అరుదైన అంశం. ఓ క్రికెటర్ రెండు దేశాలకు ప్రాతినిథ్యం వహించడం సాధారణమే అయినప్పటికీ.. తనతో పాటు కుటుంబంలోని నలుగురు క్రికెటర్లు ప్రాతినిథ్యం వహించిన జట్టుతో పోటీపడటం ఇదే తొలిసారి. ఐర్లాండ్‌తో మంగళవారం జరిగిన రెండో వన్డేతో కిమ్ గార్త్ ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. 2010 నుంచి 2019 వరకు ఐర్లాండ్‌కు ప్రాతినిథ్యం వమించిన కిమ్ గార్త్.. 2022 నుంచి ఆస్ట్రేలియాకు ఆడుతోంది. కిమ్ తండ్రి జోనాథన్ గార్త్, తల్లి అన్నే మేరీ మెక్డోనాల్డ్, తమ్ముడు జోనాథన్ గార్త్ ఐర్లాండ్ జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించారు.ఇక ఐర్లాండ్తో జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 153 పరుగులు భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 321 పరుగులు చేసింది. ఎల్లీస్ పెర్రీ(91), అష్లే గార్డ్నర్(65) హాఫ్ సెంచరీలతో రాణించగా.. బెత్ మూనీ (49) విలువైన పరుగులు చేసింది. అనం తరం ఐర్లాండ్ 38.2 ఓవర్లలో 168 పరుగు లకు కుప్పకూలింది. యామీ హంటర్(50), గాబీ లివిస్(37) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ మ్యాచ్‌లో కిమ్ గార్త్ ఓ వికెట్ పడగొట్టింది. 6 ఓవర్ల పాటు బౌలింగ్ చేసిన ఆమె 2 ఓవర్లను మెయిడిన్ చేసి 9 పరుగులు మాత్రమే ఇచ్చింది.

# బార్బీ గర్ల్.. బేబీ డాల్..

## బార్బీ గర్ల్.. బేబీ డాల్ .. కియారా అద్వానీ లుక్‌కి నెటిజన్లు ఫిదా

గ్లామరస్ రోల్స్, పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్.. ఇలా ఏ పాత్రకైనా ప్రాణం పోసే నటీమణుల్లో టాప్లో ఉంటుంది కియారా అద్వానీ . ఈ ముంబై బ్యూటీ భరత్ అనే నేను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది. ఆ తర్వాత వినయ విధేయ రామ చిత్రంలో నటించింది. ప్రస్తుతం శంకర్-రాంచరణ్ కాంబోలో వస్తున్న గేమ్ ఛేంజర్‌లో ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఇటీవలే కార్తీక్ ఆర్యన్‌తో కలిసి నటించిన సత్య ప్రేమ్ కీ కథ సినిమాతో మంచి హిట్ అందుకుంది. సిద్దార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో ప్రొఫెషనల్‌గా ఫుల్ బిజీగా మారిపోయింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే కియారా అద్వానీ తాజాగా కచర్ వీక్‌లో మెరిసిపోయింది. బార్బీ గర్ల్, బేబీ డాళ్.. గుండె జిగేలు జిగేలు జిగేలు మంటుందే.. బార్బీ గర్ల్, బేబీ డాళ్.. గుండె గుబేలు గుబేలు గుబేలు మంటుందే.. అంటూ మిర్చి సినిమాలో ప్రభాస్ హీరోయిన్ గురించి పాడుకునే పాటను మరోసారి గుర్తు చేస్తోంది. సిల్వర్ కలర్ చమ్కీలతో డిజైన్ చేయబడ్డ గులాబీ రంగు డ్రెస్‌లో ర్యాంప్‌పై హొయలుపోతూ షోకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఇండియా కచర్ వీక్ 2023లో బార్బీ డాల్‌లా మెస్మరైజ్ చేస్తున్న ఇప్పుడు నెటిజన్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నెమలి ర్యాంప్ వాక్ చేస్తుందా..? అన్నట్టుగా ఉన్న కియారా విజువల్స్ ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి.



Kiara Adwani

మనం సినిమా
manamcinema

# 'బేబీ'కి స్పెషల్ గిఫ్ట్ పంపిన హీరో రామ్

బేబీ వచ్చి వారం దాటినా ఇంకా అదే మత్తులో యూత్ ఊగిపోతున్నారు. కల్ట్ బొమ్మ అంటూ రివ్వూలు ఇచ్చేస్తున్నారు. ఓ వైపు జోరుగా వానలు పడుతున్నా.. మరో వైపు బేబితో హాల్స్ నిండుగా కనిపిస్తున్నాయి. అసలు స్టార్ కాస్ట్ లేదు. పెద్ద డైరెక్టర్, పెద్ద ప్రొడక్షన్ సంస్థ అంత కన్నా కాదు. కేవలం కంటెంట్‌ను నమ్ముకుని సినిమా తీశారు. ఇప్పుడా నమ్మకమే కోట్లు కుమ్మరిస్తుంది. హిట్ నుంచి డబుల్, ట్రిపుల్ బ్లాక్ బస్టర్ దిశగా బేబి సినిమా పరుగులు పెడుతుంది. ఇక ఈ చిత్రం సాధించిన సక్సెస్ పట్ల సినీ పరిశ్రమకి సంబంధించిన పలువురు ప్రముఖులు ఇప్పటికే ప్రశంసల వర్షం కురిపించారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాను చూసిన టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ హీరో రామ్ పోతినేని చిత్రయూనిట్ పై ప్రశంసలు కురిపించాడు.



# వరుణ్‌తేజ్ సాలిడ్ ప్రాజెక్ట్ కోసం బాలీవుడ్ బ్యూటీ.!

మెగా ఫ్యామిలీ నుంచి ఉన్న యంగ్ జెనరేషన్ లో అయితే ఎప్పటికప్పుడు కొత్తగా ట్రై చేస్తూ డిఫరెంట్ సినిమాలు అందించేది మాత్రం మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ అని చెప్పాలి. ఇప్పుడు కూడా గాండీవదారి అర్జున, నెక్స్ట్ నేవల్ బేస్డ్ స్టోరీ లతో రాబోతున్న వరుణ్ తేజ్ రీసెంట్ గా ప్రముఖ దర్శకుడు కరుణ కుమార్ తో అయితే ఓ సాలిడ్ ప్రాజెక్ట్ చేస్తున్నట్టుగా టాక్ వచ్చింది. మరి ఈ చిత్రం ఈ జూలై లోనే అనౌన్స్ కానుండగా లేటెస్ట్ గా అయితే దీనిపై ఆసక్తికర న్యూస్ వినిపిస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ బ్యూటీ నోరా ఫతేహి కనిపించనుందట. అయితే ఆమె ఫీమేల్ లీడ్ కాదు కానీ ఓ కీలక పాత్రలో అయితే నోరా కనిపించనుంది అని తెలుస్తుంది. ఇక ఈ చిత్రం గ్రాండ్ గా ఈ జూలై 27న లాంచ్ కాబోతుండగా వైరా ఎంటర్టైన్మెంట్స్ వారు ఈ చిత్రాన్ని నిర్మాణం వహిస్తున్నారు. ఇక మరిన్ని డీటెయిల్స్ మున్ముందు రానున్నాయి.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.